# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 286 | ఆదివారం 12-10-2025 | పేజీలు : 12 | వెల-3




మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డిలను కలిసిన

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి

ఉప ఎన్నిక అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ప్రకటించిన కాంగ్రెస్
ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్లను కలుస్తున్న నవీన్ యాదవ్
రాములు నాయక్, దానం నాగేందర్‌లను కూడా కలిసిన నవీన్

2లో



2లో

## పకడ్బందీగా కాలుష్య నియంత్రణ

మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి 100 రోజుల ప్రణాళిక
కాకినాడ తీరంలో తీసుకొనే చర్యలు దేశానికే మోడల్ కావాలి
పీసీబీ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు

## డీసీసీ చీఫ్ ఎవరో..?



సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్టానం ద ృష్టి పెట్టింది. డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ పేరిట ఏఐసీసీ 22 మంది సీనియర్ నేతలను పరిశీలకులుగా తెలంగాణకు పంపించింది. వీరు జిల్లాల పర్యటన మొదలుపెట్టారు. ప్రతి జిల్లా నుంచి ఐదు నుంచి ఆరుగురు పేర్లు అక్టోబరు 15 తేదీలోగా హై కమాండ్‌కు పరిశీలకుల బ ృందం పంపిస్తుంది. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో సందడి ఏర్పడింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం దగ్గర

2లో



ప్రభుత్వ శాఖల్లోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై

## రేవంత్ రెడ్డికి చిన్నారెడ్డి లేఖ

ప్రైవేటు ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారన్న చిన్నారెడ్డి
ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామం కోసం ప్రభుత్వమే ప్రత్యేకంగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి వేతనాలు కూడా ప్రతి నెల ఆలస్యం చేస్తున్నారని విమర్శ

sify

## సిఫీకి నేడే శ్రీకారం

విశాఖలో లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన
ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్న సిఫీ
రెండేళ్లలో ఆపరేషన్లు ప్రారంభం

విశాఖపట్నంలో సిఫీ టెక్నాలజీస్ ఏర్పాటు చేస్తున్న ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు

అంబేడ్కర్ విగ్రహంతోనా

## రాజకీయం?

2లో




ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న హోంమంత్రి అనిత

కులాల మధ్య చిచ్చు పెడతామంటే ఊరుకోం

వైసీపీ నాయకులపై హోంమంత్రి అనిత ఫైర్

పీపీపీపై వైసీపీకి అభ్యంతరం ఎందుకు?...

## పేదలకు నాణ్యమైన వైద్యం వద్దంటారా?:



రాష్ట్రంలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణ నిర?యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గట్టిగా సమర్థించుకున్నారు. పేదలకు నాణ్యమైన, ఉచిత వైద్యాన్ని వేగంగా అందించాలన్నదే తన ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో వైసీపీ ఎందుకు అభ్యంతరం చెబుతోందని ఆయన సూటిగా ప్రశ్నించారు. తాను ఏ కార్యక్రమం చేపట్టినా పేదల సంక్షేమాన్ని ద ృష్టిలో ఉంచుకునే చేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

2లో

గత పాలకుల విధానాలను అనుసరిస్తే రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి కావడానికి కనీసం 20 ఏళ్లు పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అదే పీపీపీ విధానంలో అయితే కేవలం రెండేళ్లలోనే నిర్మాణాలు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావచ్చని ఆయన వివరించారు. ఈ నిర?యం ద్వారా రాష్ట్రంలోని పేద విద్యార్థులకు అదనంగా 110 మెడికల్ సీట్లు లభిస్తాయని, వారి వైద్య విద్య కలను సాకారం చేసేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.

పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం చంద్రబాబు స్పష్టత
పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తే వైసీపీకి వచ్చే నష్టమేమిటని సూటి ప్రశ్న
గత ప్రభుత్వ విధానంలో కాలేజీలు కట్టాలంటే 20 ఏళ్లు పడుతుందని వ్యాఖ్యలు
పీపీపీ పద్ధతిలో కేవలం రెండేళ్లలోనే నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడి
పేద విద్యార్థులకు అదనంగా 110 మెడికల్ సీట్లు అందుబాటులోకి వస్తాయని హామీ

సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫోన్ చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
సీఎంగా 15 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ప్రత్యేక అభినందనలు
చంద్రబాబు దార్శనికత, సుపరిపాలనను కొనియాడిన ప్రధాని
2000ల నుంచే కలిసి పనిచేశామని గుర్తు చేసుకున్న మోదీ
ప్రధాని శుభాకాంక్షలకు ధన్యవాదాలు తెలిపిన చంద్రబాబు

2లో

## రక్తమోడుతున్న రైలు పట్టాలు





## డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల నియామకాలపై ద ృష్టి సారించింది. ఈ నెలాఖరులోగానే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్న అధిషా'నం ఇప్పటికే అందుకోసం పరిశీలకులను నియమించింది. ఏఐసీసీ కర్ణాటకకు చెందిన ఎమ్మెల్యే మన్నె శ్రీనివాస్‌ను జిల్లా పరిశీలకుడిగా నియమించగా టీపీసీసీ కరీంనగర్ కార్పొరేషన్ పరిశీలకుడిగా ఎంపీ చలిమెల కిరణ్‌కుమార్‌రెడ్డిని జిల్లా పరిశీలకురాలిగా ఆత్రం సుగుణను నియమించింది. ఈ పరిశీలకులు ఆదివారం సాయంత్రానికి జిల్లాకు చేరుకొని నాలుగురోజులపాటు వివిధ ప్రాంతాల్లో పర్యటించడమే కాకుండా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలో కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను సేకరిస్తారు. కార్యకర్తలు, నేతల నుంచి మద్దతు వచ్చిన ఆరు పేర్లతో వారు అధిషా'నానికి ప్రతిపాదనలు పంపిస్తారని సమాచారం.

2లో

## డీఏపై కుట్రలు

కరువు భత్యంపై సోషల్ మీడియాలో జగన్ బ్యాచ్ తప్పుడు ప్రచారాలు
ఉద్యోగ సంఘాల ముసుగులో వేతన జీవుల ఉద్వేగంతో ఆట
ప్రతి క్యాబినెట్ భేటీ ముందు 'డీఏ' ఇస్తున్నారని పోస్టులు
సమావేశం తర్వాత విమర్శలు
ఉద్యోగులకు, సర్కారుకు మధ్య అగాథం సృష్టించడమే లక్ష్యం
ఉద్యోగులను రెచ్చగొట్టడమే టార్గెట్
గత ప్రభుత్వ డీఏ బకాయి 7,500 కోట్లు చెల్లించిన కూటమి
చేసింది చెప్పుకోని కూటమి నేతలు




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో వైసీపీ విష రాజకీయాలకు తెరదీసింది. కొన్నాళ్లుగా కరువు భత్యం(డీఏ) కోసం ఎదురు చూస్తున్న వారిని రెచ్చగొట్టే చర్యలకు దిగుతోంది. వాస్తవానికి వైసీపీ పాలనలో నానా తిప్పలు పడిన ఉద్యోగులు.. గత ఎన్నికల్లో తమకు అనుకూలమైన ప్రభుత్వం వచ్చిందని, సకాలంలో అన్ని ప్రయోజనాలు నెరవేరుతాయన్న ఉద్దేశంతో ఉన్నారు. అయితే.. వీరిని ఏదో ఒకరకంగా రెచ్చగొట్టి సర్కారుకు-ఉద్యోగులకు మధ్య అగాథం స ృష్టించేందుకు వైసీపీ కుటిల ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం డీఏపై ఉద్యోగుల్లో చర్చ జరుగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినా డీఏ ఇవ్వలేదన్న ఆవేదన వారిలో ఉంది. ఇదే అదునుగా ఉద్యోగ సంఘ నాయకుల ముసుగులో జగన్ బ్యాచ్ డీఏలపై కుట్రకు తెరతీసింది. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు మొదలుపెట్టి ఉద్యోగుల ఉద్వేగాలతో ఆడుకుంటోంది. సీఎం చంద్రబాబు నేత ృత్వంలోని మంత్రివర్గం నెలకు రెండుసార్లు భేటీ అవుతోంది.

# డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడితోపాటు కాంగ్రెస్ నగర అధ్యక్షుడిని నియమించనున్నారు. అన్ని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పట్టణాల కమిటీలను జిల్లా స్థాయి కమిటీలుగా పార్టీ భావిస్తున్నది. ఈ నేపథ్యంలో కరీంనగర్ డీసీసీతోపాటు కాంగ్రెస్ నగర కమిటీకి కూడా అధ్యక్షులను నియమించనున్నారు.

**పోటాపోటీ** కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటాపోటీ వాతావరణం నెలకొన్నది. ప్రస్తుతం కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా ఉన్న కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి సుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ పదవులు పొందిన వారు అధ్యక్ష పదవిని ఆశించవద్దనే నిబంధనలు ఏమీ లేని నేపథ్యంలో ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తూ రేసులో ఉన్నారు. ఆయనతోపాటు కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి పోటీచేసి పరాజయం పాలైన వెలిచాల రాజేందర్‌రావు, రాహుల్‌గాంధీ టీంలో సభ్యుడిగా ఉన్న రుద్ర సంతోష్‌కుమార్, టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్, హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆకారపు భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. **ఎవరికి వారుగా ఆశావహుల ప్రయత్నాలు** ఆశావులు ఇప్పటికే మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీదర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కలిసి తమకు అనుకూలంగా సిఫారసు చేయాలని కోరారు. వారి మద్దతు కూడగట్టుకోవడానికి ప్రయత్నించడంతో సరిపెట్టుకోకుండా జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల నేతలను కలిసి పరిశీలకులు వచ్చినపుడు కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి తమ పేరును సూచించాలని కోరుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ నగర అధ్యక్ష పదవికి వీరిలో నుంచే ప్రతిపాదనలు వచ్చే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రధానంగా వైద్యుల అంజన్‌కుమార్ పేరు ఈ పదవికి పరిశీలనకు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేందర్‌రావుకు ఉన్నాయని, ఆయనను డీసీసీ అధ్యక్షుడిగానే కాకుండా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి కూడా ఇన్‌చార్జిగా నియమిస్తారని పార్టీలో ప్రచారం జరుగుతున్నది. పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన బొమ్మ శ్రీరాంచక్రవర్తి నియోజకవర్గంలో మద్దతుగా ఉంటూ వస్తున్నారు. ఆయన తన సీనియార్టీని గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వాలని పొన్నం వద్ద ప్రతిపాదించినట్లు సమాచారం. ప్రస్తుత వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్న అధికారంలో లేనపుడు పార్టీ కోసం పనిచేసిన నేపథ్యం ఉన్న తనకు ప్రమోషన్ ఇచ్చి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా అవకాశం ఇవ్వాలని సమాచారం. రాహుల్ గాంధీ టీం సభ్యుడిగా వివిధ ఎన్నికల్లో, వివిధ అంశాల్లో తెరవెనక సభ్యుడిగా పనిచేస్తూ సేవలందిస్తున్న రుద్ర సంతోష్‌కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడానికి తనకు అవకాశం కల్పించాలని పార్టీని కోరుతున్నట్లు సమాచారం. ఆయన జిల్లా అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు చెబుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన అల్‌ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి తనకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతున్నారని తెలిసింది. అధ్యక్ష పదవి

వీలుకాని పక్షంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పదవిని ఆయన ఆశిస్తున్నట్లు పార్టీవర్గాలు అంటున్నాయి. గతంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా పని చేసిన ఆకారపు భాస్కర్‌రెడ్డి డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు తెలిసింది.

# డీసీసీ చీఫ్ ఎవరో..?

పడుతున్నా మార్కెట్ కమిటీల పదవులు మినహా నామినేటెడ్ నజరానాలు, పార్టీ పదవులు లేకపోగా స్థానిక సంస్థల పదవులు కూడా లేక కాంగ్రెస్ శ్రేణులు డీలా పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నింపే విధంగా పార్టీ సంస్థాగతంగా కమిటీల నియామకం అధిషా'నం కసరత్తు ప్రారంభించింది. అయితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలు డీసీసీ నియామకాలు సమన్వయం చేయడం సవాల్‌గానే ఉంటుందని చర్చ జరుగుతోంది. జూలై మాసంలో గ్రామ, పట్టణ కమిటీలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు ప్రారంభించిన స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయింది తాజాగా జిల్లా కార్యవర్గాల భర్తీకి అధిషా'నం కసరత్తు ప్రారంభించడంతో పార్టీలోని సీనియర్ నాయకులు పదవులు వరిస్తాయనే ఆశలు పెంచుకున్నారు.

**డీసీసీ రేసులో ఆశావహుల పోటాపోటీ...** స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడడంతో త్వరగా జిల్లా కార్యవర్గం పూర్తిచేయాలని కాంగ్రెస్ అధిషా'నం భావిస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తులు స్వీకరించి అధిషా'నానికి నివేదిక పంపించే ప్రక్రియ ముందుకు వచ్చింది. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పదవులు కూడా గౌరవంగా ఉంటుందని అనేకమంది ఆశావహులు ముందుకు వస్తున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అధ్యక్ష పదవి కట్టబెట్టేందుకు అధిషా'నం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ప్రస్తుతం ఉన్న డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మరో టర్మ్ కొనసాగిస్తారనే చర్చ కూడా జిల్లాలో మొదలైంది. జిల్లాలో ప్రతి మండలం నుంచి సీనియర్లు అధ్యక్ష పదవి రేసులోకి రావడం కమిటీపై ఊహాగానాలు పెరిగాయి. జిల్లాలో అధ్యక్ష పదవి ఆశిస్తున్న వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సంగీతం శ్రీనివాస్. గడ్డం నర్సయ్య, మాజీ మండలాధ్యక్షుడు వైద్య శివప్రసాద్, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు కుస రవీందర్, మాజీ ఎంపీపీ ఉట్నూరు వెంకటరమణారెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ కానమేని చక్రధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి భీమరాజు కనకరాజు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, మాజీ జట్పీటీసీ నాగం కుమార్, మాజీ కాంగ్రెస్ బీసీ సెల్ అ?ధ్యక్షుడు చంద్రశేఖర్ డీసీసీ పదవిని ఆశిస్తున్న వారిలో ఉన్నారు.

**ఆది, కేకేలే కీలకం...** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష, కార్యవర్గ నియామకాల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిల సూచనలే కీలకం కానుట్లు చెప్పుకుంటున్నారు. దీంతో ఆశావహులు వారి చుట్టూ చెక్కర్లు కొడుతున్నట్లు తెలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడిన తర్వాత తొలి అధ్యక్షుడిగా నాగుల సత్యనారాయణగౌడ్ పనిచేశారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ పార్టీపరంగా జిల్లాలో స్తబ్దత నెలకొందని చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ పార్టీ నుంచి గతంలో బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లినవారు తిరిగి సొంతగూటికి చేరుకున్న వారు ఉన్నారు. ప్రస్తుతం వారు కూడా పార్టీ పదవులకు ముందుకు వస్తుండడంతో పార్టీని నమ్ముకున్న వారి నుంచి వ్యతిరేకతలు మొదలు కావడంతో డీసీసీ నియామకాలపై పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది.

# డీఏపై కుట్రలు

అయితే, ప్రతి క్యాబినెట్ సమావేశం ముందు ఉద్యోగుల వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియాలో డీఏ ఇస్తున్నారంటూ తప్పుడు పోస్టులు పెడుతున్నారు. దాన్ని చిలవలుపలవలుగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. క్యాబినెట్ సమావేశం అవగానే 'ఈ సమావేశంలోనూ డీఏ ఇవ్వలేదు.' అంటూ ఉద్యోగులను రెచ్చగొట్టి.. చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు.. ఉద్యోగులకు న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు చెబుతూనే ఉన్నారు. అయినా వైసీపీ బ్యాచ్ తన కుట్ర రాజకీయాలను కొనసాగిస్తూనే ఉంది.

**ఉద్యోగుల పొట్టగొట్టిన వైసీపీ** గత వైసీపీ ప్రభుత్వం రూ.25 వేల కోట్లను ఉద్యోగులకు చెల్లించకుండా బకాయిలు పెట్టిపోయింది. కనీసం ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించలేదు. డీఏలను సకాలంలో చెల్లించకుండా కొన్ని డీఏలను పీఆర్సీలో కలిపేసింది. అంతేకాదు, గత ఎన్నికలకు ముందు హడావుడిగా పోస్ట్ డేటెడ్ చెక్కుల మాదిరిగా 2 జీవోలను విడుదల చేసింది. 1-1-2023కు సంబంధించిన డీఏను 2024, మే నెల జీతంలో ఇచ్చేలా, ఇంకో జీవో 1-7-2023 జూలైలో చెల్లించాల్సిన డీఏను ఆగస్టు, 2024 నుంచి చెల్లించేలా జీవోలు జారీ చేసి, అమలు చేయకుండా చేతులు దులుపుకొంది. అయితే.. ఈ జీవోలను కూటమి ప్రభుత్వం అమలు చేసింది. అంటే కూటమి ప్రభుత్వమే ఆ రెండు డీఏలను ఉద్యోగులకు చెల్లించింది. దీని వల్ల 300 కోట్లభారం పడింది. సీపీఎస్ ఉద్యోగులకు 7 నెలల మ్యాచింగ్ గ్రాంట్ రూ.1,600 కోట్లను జగన్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. వీటితోపాటు ఉద్యోగులకు రూ.వేల కోట్లు బకాయి పెట్టి, రివర్స్ పీఆర్సీ ఇచ్చింది. ఎవరైనా నోరెత్తితే వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేసింది. జీతాలు, పెన్షన్లు ఎప్పుడు వస్తాయో కూడా తెలియని దుస్థితిలోకి ఉద్యోగులను నెట్టింది.

**చేసింది.. చెప్పుకొనుంటే..** గత వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు పెట్టిన రూ.వేల కోట్ల బకాయిలను చెల్లించినా.. చేసింది చెప్పుకోవడంలో కూటమి ప్రజా ప్రతినిధులు విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉద్యోగులను డీఏల పేరుతో జగన్ బ్యాచ్ రెచ్చగొడుతుంటే.. కనీసం కింది స్థాయిలో ఉద్యోగులకైనా రాష్ట్ర పరిస్థితిని వివరిస్తూ చెల్లించిన బకాయిలను చెపాల్సిన నేతలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. గత జగన్ ప్రభుత్వం చేయనివాటిని సైతం చేసినట్టు ఊదరగొడితే.. ప్రస్తుత నేతలు చేసినవి కూడా చెప్పుకోవడం లేదు. కూటమి ప్రభుత్వం ఉద్యోగ పక్షపాతి అని సీఎం చంద్రబాబు చెబుతున్నా.. ఆ భరోసాను కింది స్థాయి వరకు తీసుకెళ్లేలా అధికార పార్టీల నేతలు చేయకపోవడం గమనార్హం. దీంతో వైసీపీ విష ప్రచారంతో ఉద్యోగులు ప్రస్తుత ప్రభుత్వంపై ఆగ్రహం వెళ్లగక్కుతున్నారు.

**రెండు డీఏలు, ఒక పీఆర్సీ!** ఉద్యోగులు 2 డీఏలు, ఒక పీఆర్సీ కోసం వేచి చూస్తున్నారన్నది వాస్తవం. అలాగని వారేమీ రెచ్చిపోవడం లేదు. గత జగన్ పాలనతో విధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను సీఎం చంద్రబాబు గాడిలో పెడుతున్నారని, త్వరలోనే తమ ఆశలు నెరవేరుతాయని వేచి చూస్తున్నారు. కానీ.. వారి ఆశలను తమ రాజకీయ అస్త్రంగా మలుచుకున్న వైసీపీ నేతలు తెరవెనుక ఉండి.. ఉద్యోగ సంఘాలతో సర్కారుపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. వాస్తవానికి గత ప్రభుత్వం ఇచ్చిన రివర్స్ పీఆర్సీ, డీఏలు పీఆర్సీలో కలిపేయడం, కొన్ని డీఏలకు జీవోలు ఇచ్చి నగదు చెల్లించకుండా పోవడం వంటి చర్యలపై ఉద్యోగుల్లో ఆవేదన, ఆగ్రహం ఇప్పటికీ ఉంది. అందుకే, వైసీపీ నేతలు నేరుగా జోక్యం చేసుకోకుండా తమ అనుకూల సంఘాల నేతలతో రెచ్చగొట్టే రాజకీయాలకు తెరదీస్తున్నారు.

# సిఫీకి నేడే శ్రీకారం

మంత్రి లోకేశ్ ఆదివారం శంకుస్థాపన చేయనున్నారు. దేశంలో అత్యధికంగా డేటా సెంటర్లను నిర్వహిస్తున్న 'సిఫీ ఇసొనేటీ స్పేసెస్ లిమిటెడ్' విశాఖపట్నంలో 550 మెగావాట్ల సామర్థ్యంతో సుమారు రూ.15 వేల కోట్లతో కొత్త డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఇక్కడ డేటా సెంటర్ ఏర్పాటుకు 50 ఎకరాల భూమి కావాలని సిఫీ కోరగా రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రాంతాల్లో 28.6 ఎకరాలు కేటాయించింది. రుషికొండ ఐటీ పార్క్ హిల్ నంబరు 3పై 3.6 ఎకరాలు, అలాగే పరదేశిపాలెం సర్వే నంబరు 134లో మరో 25 ఎకరాలు కేటాయించింది. రుషికొండలో ఎకరా రూ. కోటి చొప్పున, పరదేశిపాలెంలో రూ. 50 లక్షల చొప్పున ఇచ్చారు. భూమి పూజ చేసినప్పటి నుంచి రెండేళ్లలో అంటే 2027 అక్టోబరు 12వ తేదీ నాటికి డేటా సెంటర్ ఆపరేషన్‌లోకి తీసుకురావాలనే నిబంధనతో తక్కువ ధరకు భూములు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కోసం 'సిఫీ టెక్నాలజీస్ లిమిటెడ్' పేరుతో అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. **డేటా సెంటర్ల కేంద్రంగా విశాఖ** అదానీ, గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్, సిఫీతో పాటు టీసీఎస్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వస్తుండటంతో డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ మారుతోంది. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ కేంద్రంగా అవతరిస్తోంది. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్‌కు భూముల కేటాయింపునకు శుక్రవారం నాటి క్యాబినెట్ సమావేశం ఆమోదించింది. ఈనెల 14వ తేదీన ఢిల్లీలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష?వ్, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేశ్ సమక్షంలో రైడెన్ అధికారిక ప్రకటన చేయనుంది. విశాఖలో అదానీ డేటా సెంటర్ ఏర్పాటుకు గతంలోనే అనుమతులు లభించాయి. ఇక ఇక్కడ ఏర్పాటవుతున్న డేటా సెంటర్లతో డేటా కేబుళ్లను అనుసంధానించడానికి సిఫీ టెక్నాలజీస్ సిద్ధమైంది. సిఫీ సముద్రగర్భ కేబుల్ కనెక్టివిటీతో రాష్ట్రంలో ఏఐ ఆధారిత సాంకేతిక విప్లవం రాబోతోందని ఐటీ రంగ నిపుణులు చెబుతున్నారు. కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీ మెరుగుపడి భారత్, ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా దేశాల మధ్య డేటా ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందని వివరించారు. కాగా, సిఫీకి శంకుస్థాపన తరువాత మంత్రి లోకేశ్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఆస్ట్రేలియా- భారత్ జట్ల మధ్య జరిగే మహిళల వన్డే ప్రపంచ కప్ టోర్నీ క్రికెట్ మ్యాచ్‌ను తిలకిస్తారు.

## ప్రభుత్వ శాఖల్లోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై రేవంత్ రెడ్డికి చిన్నారెడ్డి లేఖ



రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖల్లో వేలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, అయితే వారిని ప్రైవేటు ఏజెన్సీలు నియమించడం వల్ల శ్రమ దోపిడీకి గురవుతున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం ప్రభుత్వమే ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆ లేఖలో కోరారు.ప్రైవేట్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇవ్వకపోవడంతో పాటు దాదాపు 20 శాతం వరకు వేతనాల్లో కోత విధిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా ఆ వేతనాలు కూడా ప్రతి నెల ఆలస్యం చేస్తున్నారని వాపోయారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కోసం 2023 కంపెనీస్ యాక్ట్ 8 ప్రకారం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూడా ఇదే తరహా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్‌ను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయాలని చిన్నారెడ్డి కోరారు.

# అంబేడ్కర్ విగ్రహంతోనా రాజకీయం?

రాష్ట్రం అభివ ృద్ధిలో ముందుకు వెళుతుండడం చూసి ఓర్వలేక జగన్ అండ్ బ్యాచ్ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు.వెదురుకుప్పం మండలం దేవళంపేటలో రెండు వారాల క్రితం అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ,దాన్ని టీడీపీ పైకి నెట్టేసి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించిన వైసీపీ నాయకుల కుట్రను పోలీసులు ఛేదించిన విషయం తెలిసిందే.వైసీపీకి చెందిన సర్పంచ్‌ను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా అరెస్టు చేసి జైలుకు పంపించారు.మరోవైపు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన రోజు సాయంత్రమే ఎమ్మెల్యేలు థామస్, మురళీమోహన్ అక్కడ కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో శనివారం హోంమంత్రి అనిత దేవళంపేటకు వచ్చారు. జోరు వాన కురుస్తున్నా చిత్తూరు ఎంపీ, పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అక్కడే ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారని సమాచారం రాగానే పోలీసులకు ఫోన్ చేసి వెంటనే దోషులను గుర్తించి వాళ్లు ఎవరైనా చర్యలు తీసుకోవాలని సూచించానన్నారు.చివరకు వైసీపీ నేతల కుట్ర అని తెలియడంతో ఆశ్చర్యపోయానన్నారు.డిప్యూటీ సీఎంగా పని చేసిన నారాయణస్వామి తమ దండుపాళ్యం బ్యాచ్‌తో వచ్చి టీడీపీ నేతలను అరెస్టు చేయాలని పోలీసులను కోరడంపై ఆమె మండిపడ్డారు.ఆయనకు వయసు పెరిగింది కానీ, బుద్ధి పెరగలేదని ధ్వజమెత్తారు.ధర్నాలు చేయడం, రెచ్చగొట్టడం, తగలబెట్టడం.... తీరా దొరికాక తమకేమీ తెలియదంటూ బుకాయించడం వైసీపీ నైజం అన్నారు.ఎక్కడైనా ఏవైనా జరగరాని సంఘటనలు జరిగినప్పుడు ఎలా జరిగింది, ఎవరు చేశారు అని నిర్ధారించుకున్నాకే కార్యాచరణకు దిగాలని దళిత సంఘాలకు ఆమె సూచించారు.అంబ్కేర్ విగ్రహానికి నిప్పు పెట్టి రాష్ట్ర సమస్యగా చేయాలనుకున్న వైసీపీ కుట్రను భగ్నం చేసి నిజానిజాలను ప్రజలకు తెలియజేసిన చిత్తూరు పోలీసులను హోంమంత్రి అభిందించారు.'చిత్తూరులో గ్యాంగ్ రేప్ జరిగితే, ఆ నిందితుల్ని వెంటనే పట్టుకుని ముసుగు వేసి తీసుకెళ్లలేదు. బేడీలు వేసి నడి రోడ్డుపై నడిపించుకుంటూ వెళ్లారు' అంటూ ఆమె పోలీసులకు కితాబునిచ్చారు.రాజకీయ ముసుగులో వున్న నేరస్తులను గుర్తించి కటకటాల వెనక్కు పంపాలని సూచించారు.జీడీనెల్లూరు ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ దళితుల ఓట్లతో గెలిచి డిప్యూటీ సీఎం దాకా ఎదిగిన నారాయణస్వామి తన చర్మం ఒలిచి చెప్పులు కుట్టిస్తానంటూ దళిత ఆత్మగౌరవాన్ని జగన్ కాళ్ల దగ్గర పెట్టిన ద్రోహి అంటూ మండిపడ్డారు.ఎక్సైజ్ మంత్రిగా ఇష్టానికి దోచుకుని కుమార్తెలకు పంచిపెట్టిన ఆయన దళితులతో రాజకీయం చేయాలని చూస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.వాళ్లు ఒక్క విగ్రహాన్ని కాల్చితే తాము వెయ్యి విగ్రహాల్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అండగా దళితులున్నారని గ్రహించిన వైసీపీ నేతలు ఎస్సీ నియోజకవర్గాలను టార్గెట్ చేస్తూ దుష్టపన్నాగాలు మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక్కడ కాలిన మంట మరో చోటకు వ్యాపించకుండా ఉండాలంటే దోషులను శిక్షించడం మాత్రమే కాకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, అందు కోసమే హోం మంత్రి దేవళంపేటకు వచ్చారన్నారు.మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ అన్ని జాతులవారూ కలిసి మొక్కాల్సిన దేవుడు అంబేద్కర్‌ను కూడా నీచ రాజకీయాలకు వాడుకోవాలని వైసీపీ ప్రయత్నిస్తోందన్నారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, చిత్తూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, మాజీ ఎమ్మెల్యే గాంధీ,తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు కార్జాల అరుణ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ నాగేశ్వరరాజు, టీడీపీ నేతలు రుద్రయ్య నాయుడు, జయశంకర్ నాయుడు, స్వామిదాస్, లోకనాథరెడ్డి, చెంగల్రాయయాదవ్,మోహన్ మురళి,తలారి రెడ్డెప్ప, శ్రీధర్ యాదవ్,గుణశేఖర్, హరీషయాదవ్, మనోహర నాయుడు, ఇందిరమ్మ, రవిరాజు, తిరుమల, కుమార్, దశరథ, పీఏసీఎస్ చైర్మన్ సుధాకరరెడ్డి, ఎస్సీ మోర్చా నేత శేషాద్రికుమార్, ఎస్సీ సెల్ ఉపా?ధ్యక్షులు దశరథవాసు, పరమేశ్వరరెడ్డి, అశోక్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పీపీపీపై వైసీపీకి అభ్యంతరం ఎందుకు?... పేదలకు నాణ్యమైన వైద్యం వద్దంటారా?:

ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతల తీరుపై చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మీలో ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకపోతే వెంటనే కార్పొరేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. కానీ, అదే నాణ్యమైన వైద్య సేవలు పేద ప్రజలకు అందకూడదా?" అని ఆయన నిలదీశారు. ప్రజలకు మంచి చేస్తుంటే అడ్డుకోవడం సరికాదని, పీపీపీ విధానం ద్వారా పేదలకు మేలు జరుగుతుంటే ఎందుకు విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అరుదైన మైలురాయిని పురస్కరించుకుని ప్రధాని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇరువురు నాయకుల మధ్య జరిగిన ఈ సంభాషణ వారి మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాన్ని మరోసారి చాటిచెప్పింది.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చంద్రబాబు రాజకీయ జీవితంలో ఆయన దార్శనికత, సుపరిపాలన పట్ల నిబద్ధత స్థిరంగా కొనసాగాయని ప్రశంసించారు. "2000ల ప్రారంభంలో తామిద్దరం ముఖ్యమంత్రులుగా ఉన్నప్పటి నుంచి అనేక సందర్భాల్లో కలిసి పనిచేశాం," అని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమం కోసం చంద్రబాబు ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఆయనకు అన్నివిధాలా శుభాకాంక్షలు తెలుపుతున్నానని మోదీ అన్నారు. ప్రధాని మోదీ ఫోన్ కాల్, ఆయన తెలిపిన శుభాకాంక్షలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "మీ దార్శనిక నాయకత్వంలో 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించడంలో ఆంధ్రప్రదేశ్‌ను ఒక కీలక శక్తిగా నిలబెడతాం. మీ మద్దతుతో స్వరా?ంధ్రను నిర్మించేందుకు నేను పూర్తి నిబద్ధతతో ఉన్నాను" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ దయతో కూడిన మాటలకు, ఆయన ఫోన్ కాల్ కు తాను ఎంతో సంతోషిస్తున్నానని పేర్కొన్నారు.

## మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డిలను కలిసిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డిలను కలిశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌ను ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన పార్టీకి చెందిన పలువురు నేతలను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు.జానారెడ్డితో పాటు రైతు కమిషన్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు వచ్చే నెలలో జరగనున్నాయి.

# పకడ్బందీగా కాలుష్య నియంత్రణ

పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని తీర ప్రాంతంతో పాటు కాకినాడ జిల్లాలో పారిశ్రామిక కాలుష్య నియంత్రణకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. తీరప్రాంత కాలుష్యంపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో శనివారం ఆయన మంగళగిరి క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. పారిశ్రామిక వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ మండలిలో సిబ్బంది కొరత, కాకినాడలో మత్స్యకారులతో 'మాటామంతి'లో వారు ప్రస్తావించిన సమస్యలు, ఇతర అంశాలపై చర్చించారు. ఉప్పాడ తీరంలో కాలుష్యంపై మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో తక్షణమే అక్కడి పరిస్థితుల్ని అధ్యయనం చేసి, సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ ఆదేశించారు. సమస్య ఉన్న పరిశ్రమల్లో పొల్యూషన్ ఆడిట్ నిర్వహించాలని సూచించారు. తీరప్రాంత మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసి, 100 రోజుల ప్రణాళికలను తక్షణమే అమలు చేయాలన్నారు. కాకినాడ జిల్లా పరిధిలోని తీరప్రాంతంలో కాలుష్య నియంత్రణకు తీసుకునే చర్యలు దేశానికే మోడల్ కావాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ "తీరప్రాంతంలో పరిశ్రమల నుంచి వచ్చే రసాయన వ్యర్థాలు తమ జీవనోపాధిని దెబ్బతీస్తాయని మత్స్యకారులు ఆందోళనలో ఉన్నారు. సముద్రంలో కలిసే వ్యర్థాలపై పర్యవేక్షణలో పారదర్శకత ఉండాలి. పర్యవేక్షక బ ృందాల్లో విద్యావంతులైన స్థానిక మత్స్యకార యువతకు అవకాశం కల్పించాలి. కాలుష్య కారక పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు సమీక్షించి, ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఆధునీకరించాలి. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంపై పారిశ్రామిక వేత్తలను సమాయత్తం చేయాలి' అని ఆదేశించారు. అవసరాలకు తగ్గట్టు సిబ్బంది నియామకంపై సీఎంతో చర్చిస్తానని, ఉన్న సిబ్బందిని సమర్థంగా వినియోగించాలని సూచించారు. ఈ సమీక్షలో పీసీబీ చైర్మన్ పీ క ృష?య్య, సభ్య కార్యదర్శి శరవణన్, పర్యావరణ ఇంజనీర్లు పాల్గొనగా, కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందుమాధవ్, మత్స్యకార ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి





## ఉల్లి క్వింటాలకు 2500 రూపాయలకు ప్రభుత్వం కొనుగోలు చేయాలి
## ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలి
## రైతు సంఘం డిమాండ్

**ఆదోని రూరల్ పల్లె వెలుగు అక్టోబర్ 11** రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉల్లి క్వింటాలకు 2500కు కొనుగోలు చేయాలని, అలాగే గిట్టుబాటు ధర లేక పంటను తక్కువకి అమ్ముకున్న రైతులందరికీ ఎకరాకు 50వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని దొడ్డనకేరి గ్రామంలో శనివారం ఉల్లి పంటలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఉల్లి రైతులకు ధర లేకపోవడంతో పొలాల్లోని ఉల్లిని వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎకరాకు 80 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు చేసి ధర లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉల్లి రైతులు ఉన్నారని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన హెక్టార్కు 50000 రూపాయలు సరిపోదని, ఎకరాకు 50000 రూపాయలు ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఉల్లి రైతులను ఆదుకోవాలని ఉల్లి రైతుల కు కనీస మద్దతు ధర రూ. 2500 ప్రకటించాలని, కోరుతూ 13వ తేదీన కర్నూల్ లోని కార్మిక కర్షక భవన్లో ఉల్లి రైతుల సదస్సు నిర్వహిస్తున్నామని కావున రైతులందరూ పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మునిస్వామి, ఉల్లి రైతులు చిన్న ఈరన్న, గంగాధర్, ఎల్లప్ప, ఉరుకుందు, రామాంజనేయులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి : సీఐ కిరణ్ కుమార్ రెడ్డి



**పాణ్యం,అక్టోబర్ 11, పల్లె వెలుగు:** దీపావళి పండగ నేపథ్యంలో బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి అని సీఐ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఎక్కడా బాణసంచా పేలుళ్లు జరగకుండా ప్రశాంతంగా దీపావళి పండగ చేసుకునేలా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. బాణసంచా విక్రయాల సమయంలో వ్యాపారులు జాగ్రత్తలు తీసుకోవాలని, సామగ్రి భద్రపరిచిన గొడౌన్లు,దుకాణాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు.ఇసుక,ఫైర్ ఇంజిన్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.ఖాళీ ప్రదేశాల్లో దుకాణాలు ఏర్పాటు చేయాలని, ఒక్కో దుకాణానికి 5 నుంచి 10 అడుగుల దూరం పాటించాలని సూచించారు.పరిమితికి మించి మందుగుండ్ల సామగ్రి నిల్వ ఉంచకూడదన్నారు. అనుమతులు లేకపోయినా,నిబంధనలు పాటించకపోయినా చర్యలు తప్పబోవని సీఐ హెచ్చరించారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వైసిపి నాయకులు



**దొర్నిపాడు అక్టోబర్ 11 పల్లె వెలుగు న్యూస్** పేరాబిల్డింగ్స్ కళ్యాణ మండపం నందు శనివారం దొర్నిపాడుమండలంలోని డబ్ల్యూ గోవిందిన్నేగ్రామానికి చెందిన రజక రామపుల్లయ్య కుమారుని వివాహ వేడుకలకు జరిగిన వివాహ వేడుకలకుఆర్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ, భూమా సంతోష్ రెడ్డి డి,సి,చైర్మన్ఏరువ ప్రసాద్ రెడ్డి అదేవిధంగా వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి,వీరభద్ర రెడ్డి శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రధాన మంత్రి మోడీ కర్నూలు పర్యటనను విజయవంతం చేయండి

### కర్నూలు జిల్లా బిజెపి నాయకులు శ్రీరాములు యాదవ్



**కర్నూలు , అక్టోబర్ 11:** 16వ తేదీన కర్నూలు జిల్లాకు విచ్చేయుచున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన ను, సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా నాయకులు శ్రీరాములు యాదవ్ విజ్ఞప్తి చేసారు. ఇటీవల ప్రవేశపెట్టిన నూతన జిఎస్టి విధానం సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెలియజేయడానికి ఈ సభ ఉంటుందని తెలియజేశారు.. అందరికీ అవసరమయ్యే సబ్బులు, టూత్ పేస్టులు మరియు బ్రెడ్ మొదలగు వాటిపై ఎలాంటి టాక్స్ లేకుండా, అదేవిధంగా జీవితాన్ని కాపాడే దాదాపు 39 రకాల మందులు మరియు డ్రగ్స్ పై ఎలాంటి టాక్స్ లేకుండా, అదేవిధంగా రైతులకు సంబంధించి మిషనరీస్, ఇరిగేషన్ ఎక్విప్మెంట్స్ పై కేవలం 5% మాత్రమే విధించడం విధించడం జరిగింది. ఇది రైతులకు ఎంతగానో సహకరిస్తుందని తెలియజేశారు.. కేవలం పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలాలు మరియు లగ్జరీ గూడ్స్ పై మాత్రమే 40% టాక్స్ విధించడం జరిగిందని ఈ విధమైనటువంటి పన్ను విధానం భారతదేశ అభివృద్ధికి భారతదేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి ఎంతగానో దోహదం చేస్తుందని బిజెపి జిల్లా నాయకులు శ్రీరాములు యాదవ్ తెలియజేశారు.. ఈ అన్ని విషయాలు ప్రజలతో పంచుకోవడానికి శ్రీ నరేంద్ర మోడీ 16 తారీఖున కర్నూలు జిల్లాకు విచ్చేయుచున్న సభను జయప్రదం చేయవలసిందిగా ప్రజలను, పార్టీ శ్రేణులను ఆయన కోరారు.

## బిట్కాయిన్ పేరుతో మోసాలు కర్నూలు ఎస్పీ హెచ్చరిక



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** బిట్కాయిన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం హెచ్చరించారు.రూ. 5 వేలు పెట్టుబడి పెడితే గంటల్లో లక్ష వస్తుందంటూ నకిలీ స్క్రీన్షాట్లు, లింకులతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. నమ్మించి డబ్బులు కట్టాక, భారీగా సొమ్ము పెట్టాక, డబ్బులు తిరిగి తీసుకునే అవకాశం లేకుండా చేసి మోసం చేస్తున్నారని ఎస్పీ తెలిపారు.టెలిగ్రామ్/ఫేస్బుక్లలో వచ్చే పెట్టుబడుల లింక్లను నమ్మవద్దని, వాటిని క్లిక్ చేస్తే వ్యక్తిగత డేటా నేరగాళ్ల చేతికి వెళ్తుందని ఆయన హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930 నంబర్కు లేదా %ఙఙఙ.ఎఎవతీఎతీఅవవ.స్త్రశీజ.ఱఅ% లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 11:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం జరిగింది. సభ్యులకు రెండేళ్ల పాటు ఉండే ఈ కాల పరిమితికి గాను సభ్యుల చేత కార్యనిర్వాహణాధికారి నాగప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 11 మంది సభ్యులలో ఏ చెన్నారెడ్డి, కే సుబ్బలక్ష్మమ్మ, పి లక్ష్మీదేవి,ఎం గీత, ఏ దివ్య, బి బాలమదిలేటి, పి హేమలత,ఏ చంద్రశేఖర్,బి శేఖర్, మారాసు నారాయణ, యు వెంకటేశ్వరరావు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

# బీసీలకు రాజ్యాధికార ధ్యేయంగానే ముందుకు సాగాలి.





## దేశంలో జనగణనతో పాటు కులగణన జరగాలి.
## జనాభా ప్రతిపాదికన బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం కేటాయించాలి. సిపిఐ.
## బీసీ సంఘాల డిమాండ్.

**పల్లె వెలుగు నంద్యాల.** దేశంలో బీసీలకు రాజ్యాధికారమే ధ్యేయంగా బీసీ సంఘాలన్నీ కలిసి ముందుకు సాగాలని, దేశంలో జన గణనతో పాటు కులగణన జరగాల్సిందేనని, జనాభా ప్రతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో 42% సీట్లు కేటాయించాలని. సిపిఐ.బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం వడ్డె మంజుల సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పాల్గొన్నారు. ఈ సందరరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు.మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ కులాలను విభజించి పాలిస్తుందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బీసీల ఓట్లతో గద్దెనెక్కి ఇప్పుడు బీసీలను పట్టించుకోవడం లేదన్నారు. కేవలం బీసీలను ఓటు బ్యాంకుగా చూడడం దుర్మార్గమన్నారు. బీసీ సంఘం సమాఖ్య మంజుల సుబ్బరాయుడు. మాట్లాడుతూ బీసీల యొక్క ఐక్యతను పెంచి అగ్రవరా?లకు దీటుగా నిలబడాలన్నారు. వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి వడ్డే గోపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ శక్తులు దేశాన్ని కులాల ప్రతిపాదికన విభజించి పాలిస్తున్నాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జిపై దాడి జరగడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. 2023లో తెలంగాణలో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన నిర్వహించిందని, కరా?టక కూడా కులగణన నిర్వహించిందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటికి నిధులివ్వకుండా కాలయాపన చేసిందని, ఈనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నప్పటికీ బీసీ కార్పొరేషన్లకు ఏమాత్రం నిధులు సమకూర్చలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చాలా కాలం నుండి పరిపాలిస్తున్నది ఒకే సామాజిక వర్గమన్నారు. భవసార క్షత్రియ సంఘం అధ్యక్షులు షణ్ముఖం మాట్లాడుతూ బీసీలకు జనాభా ప్రకారంగా రిజర్వేషన్లు కల్పించినప్పుడే సరైన సామాజిక న్యాయం జరిగితుందన్నారు. రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లెల్ల శ్రీరాములు మాట్లాడుతూ బీసీలకు ఎస్సీల మాదిరిగానే రక్షణ చట్టం తీసుకొచ్చి సరైన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్ మాట్లాడుతూ రాజ్యాధికారం కొరకు బీసీలందరూ శక్తి వంచన లేకుండా పోరాడాలన్నారు. గతంతో పోల్చుకుంటే బీసీలందరూ ఆర్థికంగా మెరుగుపడినా రాజ్యాధికారాన్ని సాధించుకునే విధంగా సంఘటితం కావాలన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు మాట్లాడుతూ ఓట్లు బీసీలవి.. సీట్లు ఓసీలవా అని నిలదీశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అని ఆనాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు అన్నారని, నేడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం మాత్రం కొన్ని మంత్రి పదవులిచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాయలసీమలో ఉన్న ఫ్యాక్షన్ ఫ్యాక్షనిస్టులు అందరూ సంఘటితమై బీసీలను అణగదొక్కుతున్నారన్నారు. ఈ సమావేశంలో దూదేకుల సంఘం నాయకులు గోకారి, వాల్మీకి సంఘం నాయకులు పుల్లయ్య, కురువ సంఘం నాయకులు ఓబుళపతి శివాజీ క్షత్రియ సంఘం నాయకులు సుబ్బారావు., సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు సుశీలమ్మ, నాగేంద్ర, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

## మండలిలో ఆర్యవైశ్యులకు అవకాశం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 11 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి కి సంబంధించిన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకంలో ఆర్యవైశ్యులకు అవకాశం లభించింది. బండి ఆత్మకూరు కు చెందిన ఐతా చంద్రశేఖర్ ధర్మకర్తల మండలి సభ్యులుగా శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యనిర్వాహణాధికారి నాగ ప్రసాద్ ఈ మేరకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆర్యవైశ్యుల తరపున అయితా చంద్రశేఖర్ కు ధర్మకర్తల మండలి సభ్యులుగా అవకాశం లభించింది. ఈ విషయంలో మండలంలోని ఆర్య వైశ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనను సభ్యులుగా నియమించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి అయితే చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రశేఖర్ తో పాటు మరో పది మంది సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. సోమ యాజుల పల్లెకు చెందిన అల్లె చెన్నారెడ్డి ఓంకార దేవస్థానికి మూడవసారి చైర్మన్ గా ఎన్నికయ్యారు. అట్టహాసంగా జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులందరూ హాజరయ్యారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ముమ్మడి కృషా?రెడ్డి, తెలుగు అధ్యక్షుడు బొల్లవరం మహేశ్వర్ రెడ్డి, గాలి చెన్నయ్యపాలెం ఉపసర్పంచ్ లింగారెడ్డి, బండి ఆత్మకూరు గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,జాకీర్ ఖాన్, పరమటూరు సింగిల్ విండో చైర్మన్ సాయి బాబా రెడ్డి, తాటికొండ బుగ్గ రాముడు తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలందరూ హాజరై ఎంపికైన సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తమకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి దేవస్థానం అభివృద్ధిలో పాలుపంచుకుంటామని సభ్యులు ఈ సందరరేగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన కొల్ల బత్తుల కార్తీక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం కొల్ల బత్తుల కార్తీక్ నూతన జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ చాంబర్లో అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిపాలనలో సమర్థత, పారదర్శకతను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేసే దిశగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.

## కోనసీమ ఫ్రెష్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యనందరావు....



**కొత్త పేట చీఫ్ బ్యూరో అక్టోబర్ 11** కొత్తపేట శివారు రాముడునూతిమెరక లో నూతనంగా ఏర్పాటు చేసిన కోనసీమ ఫ్రెష్ వాటర్ ప్లాంట్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రారంభించారు.నిర్వాహకులకు వ్యాపారాభివృద్ధి జరగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, గనిశెట్టి వీరేష్,యాళ్లమెల్లి జగన్మోహన్,కడలి భీమేశ్వరరావు,గుబ్బల మూర్తి,దునబోయిన ప్రదీప్,లంక సుబ్రహ్మణ్యం, కొప్పిశెట్టి శ్రీరామ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలి





**మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ జిల్లాలో ప్రధాని పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్ పేర్కొన్నారు.**

జిల్లాలో అక్టోబర్ 16 వ తేదీన ప్రధాన మంత్రి పర్యటిస్తున్న సందర్భంగా ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలో సభా ప్రాంగణంలోని కంట్రోల్ రూమ్ లో ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, టీజీ భరత్, ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ సమీక్ష నిర్వహించారు..సమీక్షలో ఐఏఎస్ అధికారులు,రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు ప్రధాని వస్తున్న క్రమంలో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మన కుటుంబంలో జరుగుతున్న ఒక కార్యక్రమంగా భావించి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.. రాబోయే 3 - 4 రోజులు రాత్రి, పగలు కష్టపడి పని చేస్తేనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలమన్నారు..సభా ప్రాంగణంలో పార్కింగ్ వద్ద 1-2 ర్యాంపు లు ఏర్పాటు చేయాలన్నారు..ఆహార పంపిణీతో.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్దేశిత ప్రాంతాల్లో భోజన ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు.. దూర ప్రాంతాల నుండి సభకు వచ్చేవారికి ఆహార ఏర్పాట్లపై ద ృష్టి పెట్టాలన్నారు.ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించి ఏ వాహనం ఎక్కడికి వెళ్లాలనే విషయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. స్థానికంగా టోల్ గేట్స్ వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఒక రోజు పాటు టోల్ ఫీజు లేకుండా ఫ్రీగా ఓపెన్ చేయాలని మంత్రి సూచించారు.. రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు సాధారణ ప్రజానీకం కూడా వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రధాని పర్యటన ను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి క ృషితో.విజయవంతం చేద్దామని తెలిపారు. ప్రధానమంత్రి ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్, సీనియర్ ఐఏఎస్ అధికారి వీర పాండియన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ఏర్పాట్ల పై ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు... శ్రీశైలం దర్శనం పూర్తి చేసుకున్న అనంతరం మధ్యాహ్నం కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొంటారని తెలిపారు. సభకు 3 లక్షల మంది ప్రజలు రానున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.... జర్మన్ హ్యాంగర్ బయట కూడా అవసరమైన బ్యారికేడింగ్, లైటింగ్ తదితర సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వెన్యూ ఇంచార్జిలను ఆదేశించారు... సభ ప్రాంగణం లోనికి పెన్, నోట్స్, మ్యాచ్ బాక్స్, సిగరెట్, స్నాక్స్ లాంటివి ఏవీ అనుమతించడం జరగదని, కేవలం నీటిని కప్ ల ద్వారా ట్రే లో అందిస్తారన్నారు.... సభకు హాజరు అయ్యే ప్రతి ఒకరు ఖచ్చితంగా 12 గంటలకు సభలో ఉండాలన్నారు.. ప్రజలను బస్సులో తీసుకొని 12 గంటల లోపు వచ్చే విధంగా చూసుకోవాలన్నారు.. అదే విధంగా వారికి భోజనం ఇచ్చి బస్సు ఎక్కించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లను ఆదేశించారు.. పార్కింగ్ కి సంబంధించి 350 ఎకరాలలో 11 పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.... వివిఐపి పార్కింగ్ కి సంబంధించి అదనంగా 40 ఎకరాల విస్తీర?ంలో సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈ కి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అందుకు సంబంధించిన పనులు జరుగుతున్నాయన్నారు. 11 రోడ్లలో ఏ రోడ్డు ఏ పార్కింగ్ కి వెళ్తుందనే విషయాలను వెరిఫై చేసుకోవాలని, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించుకోవాలని సంబంధిత ఐఏఎస్ అధికారికి సూచించారు..సభా వేదిక కు వచ్చే ప్రదేశంలో రోడ్ రిపేర్స్ ఉంటే ఆర్ అండ్ బి, ఎన్ హెచ్ అధికారులకు లిస్ట్ ఇవ్వాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.. విద్యుత్, లైటింగ్ కి సంబంధించిన ఏర్పాట్లలో లోటుపాట్లు ఉండకూడదన్నారు.. అదే విధంగా అవసరమైనన్ని అగ్ని మాపక వాహనాలను ఎక్కువగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.. మెడికల్ పరంగా 10 బెడెడ్ ఆసుపత్రులను, 20 బెడెడ్ ఆసుపత్రులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.. సెక్యూరిటీ పరంగా 250 సీసీ కెమెరా లను ఏర్పాటు చేస్తారన్నారు.. అందుకు సంబంధించిన హై స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ స్టేట్ ఫైబర్, జియో, ఎయిర్టెల్ వారు చూసుకోవాలన్నారు..అదే విధంగా కంట్రోల్ రూమ్ లో ఉండే ఎల్ఈడి స్క్రీన్ లో రియల్ టైమ్ బ్రాడ్కాస్టింగ్ డిస్ప్లే జరగాలన్నారు... ఒక పార్కింగ్ స్థలంలో ప్రక్కన ఉన్న కెనాల్ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని హెచ్ ఎన్ ఎస్ ఎస్ , ఇరిగేషన్ ఎస్ఈ లను ఆదేశించారు.. జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన సంబంధించిన పనులు పకడ్బందీగా జరగాలన్నారు. పార్కింగ్ ఏరియాలో ఫుడ్ కౌంటర్, మెడికల్ టీమ్, సౌండ్ సిస్టం, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పార్కింగ్ ఏరియాలో పార్కింగ్ నెంబర్ తో సైన్ బోర్డు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. నల్ల మట్టి ఉన్న పార్కింగ్ ఏరియాలో వర్షం కురిసినప్పుడు వాహనాలకు ఇబ్బంది రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధించిన పార్కింగ్ ఇన్చార్జి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెలిపాడ్ దగ్గర ఉన్న వి.వి.ఐ.పి ఉన్న సందర్భంలో వారికి సంబంధించిన గ్రీన్ రూమ్, మొదలగు సదుపాయాలు పక్కాగా నిర్వహించుకోవాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆదేశించారు. హెలిపాడ్ దగ్గర రోడ్డు కండిషన్ చెక్ చేసుకోవాలని, అలాగే బారికేడింగ్ పక్కాగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏదైనా చిన్న చిన్న మార్పులకు ఆదేశాలు వచ్చిన వాటికి అనుగుణంగా ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. రూట్ - 1లో ఆదోని ,మంత్రాలయం, వాయ చిన్నటేకూర్, సభ ప్రాంగణం, రూట్ - 2 ఎమ్మిగనూరు, కోడుమూరు, లద్దగిరి వాయ చిన్నటేకూరు, తడకనపల్లె రోడ్డు, సభ ప్రాంగణం, రూట్ - 3 ఆలూరు వాయ ఈదుల దేవరబండ, క్రిష?గిరి, వెల్దుర్తి, చిన్నటేకూరు, తడకనపల్లె రోడ్డు, సభ ప్రాంగణం, రూట్ - 4 డోన్ ,పత్తికొండ, వయా చిన్నటేకూరు తడకనపల్లె రోడ్డు సభ ప్రాంగణం, రూట్ 5 నంద్యాల ఆళ్లగడ్డ బనగానపల్లె నందికొట్టుకురు, సభ ప్రాంగణం, కర్నూల్ అర్బన్ - నంద్యాల చెక్ పోస్ట్, సభ ప్రాంగణం, సభ ప్రాంగణంలో ప్రతి ఏరియాలో శానిటేషన్ సిబ్బంది ఏర్పాటు చేసి ప్రతి ఏరియా పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పర్యటన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.. రేపటి లోపల బారి కెడింగ్ పనులు పూర్తి చేయాలన్నారు..సభకు వచ్చిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు.కొన్ని పార్కింగ్ ప్రదేశాల్లో ర్యాంప్ ఏర్పాట్లు చేయాలన్నారు.. రేపటి నుండి సభ ప్రాంగణం ఎస్.పి.జి వారి ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు..ఎస్.పి.జి సెక్యూరిటీకి సహకరించాలన్నారు. రోడ్డు పనులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దామన్నారు.. 2004వ సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ఓర్వకల్లు వచ్చారని, 21 సంవత్సరాలు తర్వాత కర్నూలు జిల్లాకు ప్రధానమంత్రి రానున్న నేపథ్యంలో పర్యటనను విజయవంతం చేయాలన్నారు.. సమావేశంలో ఐఏఎస్ అధికారి ప్రసన్న వెంకటేష్, విజయ సునీత, శివ్ నారాయణ్, డా.బి.నవ్య, గణేష్ కుమార్, గీతాంజలి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు, టీడీపీ జిల్లా ఇంచార్జి తిక్కా రెడ్డి,టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

## బైలుప్పల షఫీయుల్లా కు డాక్టరేట్ పురస్కారం



ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 11 గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి సామాజిక సంఘసేవకుల గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధాన కార్యక్రమం జాతీయస్థాయిలో వివిధ రంగాలలో సామాజిక సేవారంగంలో, జాతీయ స్థాయి గుర్తింపు పొందిన, అనేకమంది నిషా?తులైన సేవకులకు, గౌరవ డాక్టరేట్ పురస్కారం నందు 35 సంవత్సరాల సుదీరె సామాజిక సేవలో అనేక సాంఘిక, సంక్షేమ, సంస్క ృతిక, ప్రజాహిత, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, కార్యక్రమాలు నిర్వహించిన సంఘ సేవకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, కర్నూలు జిల్లా వాస్తవ్యులు, సామాజిక సంఘ సేవకులు, బైలుపల షఫీయుల్లా కి గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వ్యవస్థాపక అధ్యక్షులు జ్ఞాన్వెల్ గారు, పుదుచ్చేరి ఐఏఎస్ ఆఫీసర్, పుదుచ్చేరి వైస్ ఛాన్సలర్, వెంకటేశన్ , ప్రిన్సిపల్ సెక్రెటరీ సంపత్ కుమార్ పుదుచ్చేరి సిటీ కమిషనర్ రాజారాం, ముఖ్య అతిథులుగా పాల్గొనీ, ఈరోజు పుదుచ్చేరి నగరం నందలీ, కంబన్ ఆడిటోరియం నందు ఈరోజు ఉదయం వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన, సామాజిక, ప్రజా సేవకుల, సమావేశంలో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారు.

## సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అవగాహన

### 17వ వార్డు ఇన్చార్జి జయన్న,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 11 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, మరియు విద్యా ఐటీ శాఖ మాత్యులు గౌరవనీయులు నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు, మరియు ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి. వి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ గురించి 17వ వార్డు పేద మధ్యతరగతి వారికి సూపర్ జీఎస్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ వార్డ్ ఇంచార్జ్ బోయ జయన్న మరియు బూతు ఇంచార్జ్ రంజాన్. బాలాజీ .నరసింహులు మరియు పార్టీ కార్యకర్తలు కాసిం .దస్తగిరి. హుస్సేన్. పాల్గొన్నారు



## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి..

### అధికారుల నిర్లక్ష్యమే కారణమా..!







మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం ఎం సి ఫారం గ్రామంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న జనార్ధన్ నాయక్ (21) అనే విద్యార్థి ఈతకు వెళ్లి మ ృతి చెందాడని మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.శనివారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. కళాశాల సెలవు దినం కావడంతో తోటి విద్యార్థులతో కలిసి పాలేరు వాగు వద్ద బట్టలు ఉతికేందుకు వెళ్లారన్నారు.అదే సమయంలో జనార్దన్ నాయక్ ఈతకొట్టేందుకు వెళ్లి అస్వస్థకు గురవడంతో తోటి విద్యార్థులు గమనించి బయటికి తీశారు. వెంటనే వ్యవసాయ కళాశాల అధికారులకు సమాచారం అందజేయడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని జనార్దన్ నాయక్ ను మెరుగైన చికిత్స నిమిత్తం కొరకు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తుండగా మార్గమధ్యంలో మ ృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.ఈ విద్యార్థి చిత్తూరు జిల్లా పీలేరు మండలం జిల్లెల గ్రామంగా తెలిపారు. ఎంసెట్లో మహానంది కళాశాలలో సీటు రావడంతో ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నాడని తెలిపారు. మహానంది వ్యవసాయ కళాశాలలో విద్యార్థుల వద్ద ఉండవలసిన అధికారులు ఏ సిబ్బంది లేకపోవడంతో ఈ సంఘటన జరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు. గత కొద్దికాలంగా ఇక్కడున్న సిబ్బందిని బదిలీ చేయడంతో కళాశాలను గాలికి వదిలేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వ్యవసాయ కళాశాల అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ ఘటనకు జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.




# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### రూ. 5.81 లక్షల చెక్కులు పంపిణీ చేసిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పేద మరియు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా అందించే చెక్కులు ఎంతో ఉపకరిస్తున్నాయని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి అన్నారు.పాణ్యం నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను శనివారం ఆమె పంపిణీ చేశారు. మొత్తం రూ. 5,81,720/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై ఒక్క వేల ఏడు వందల ఇరవై) విలువైన చెక్కులను ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికు తమ క ృతజ్ఞతలు తెలిపారు.

**చెక్కులు అందుకున్న లబ్ధిదారుల వివరాలు:**

**లబ్ధిదారుని పేరు - సాయం మొత్తం - వివరాలు**

కొత్త కాపు రమాదేవి ఎ రూ. 42,136/- ఎ ఆర్థిక సాయం - తిరుపతి పాపారాయుడు ఎ రూ. 4,60,505/- ఎ డెత్ బెనిఫిట్ - బైరెడ్డి క్షత్రపతి రెడ్డి ఎ రూ. 79,079/- ఎ ఆర్థిక సాయం - మొత్తం ఎ రూ. 5,81,720/- ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సీఎం రిలీఫ్ ఫండ్ను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని గౌరు చరితారెడ్డి లబ్ధిదారులకు సూచించారు.



# మహాసభలను విజయవంతం చేయండి



### పీడీఎస్ఓ నాయకులు

ఆదోని అర్బన్ పల్లె వెలుగు అక్టోబర్ 10 ఆదోనిలో మహల్డి ఫంక్షన్ లో రేపు జరగబోయే కర్నూల్ మహాసభలను విజయవంతం చేయాలని పిడిఎస్యు నాయకులు అన్నారు వారు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా కో కన్వీనర్ తేజ, రాష్ట్ర నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలో విద్యార్థుల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి విద్య ప్రైవేట్ కరణ కార్పొరేట్ కరణ విధానాల కారణంగా జిల్లాలో నీ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు విశ్వవిద్యాలయం మరియు హాస్టల్లో సమస్యలు పెరిగిపోతున్నాయి. ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం రాజ్యమేలుతుంది. రాయలసీమలో నిత్యం కొనసాగుతున్న కరువు వలసలు కర్నూల్ విద్యార్థుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి కర్నూలు జిల్లాలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులు ఉపాధ్యాయులు ,మౌలిక సదుపాయాలు లేవు జిల్లాలో 190 బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ హాస్టల్లో 60 శాతం పైగా అద్దె భవనంలో నడుస్తున్నాయి. ఈ భవనాల్లో మరుగుదొడ్లు తాగునీరు మౌలిక వసతులు లేకపోవడం విద్యార్థులను నిత్యం వేధిస్తోంది .ఉన్నత లక్ష్యాలతో స్థాపితమైన రాయలసీమ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ల కొరత మౌలిక సదుపాయాల లోపంతో సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంది 600 మంది విద్యార్థులు ఉన్న ఈ విశ్వవిద్యాలయంలో కేవలం 5- 6 మంది శాశ్వత ప్రొఫెసర్లు మాత్రమే ఉన్నారు .మిగిలిన వారు గెస్ట్ ఫ్యాకల్టీనే. ప్రభుత్వ విద్యాసంస్థలు ఈ స్థితిలో ఉండగా ప్రైవేట్ కళాశాలలు మార్కులు ర్యాంకుల పేరుతో సెలవు రోజుల్లో కూడా తరగతుల నిర్వహిస్తూ అధిక ఫీజులతో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నాయి విద్యారంగంలో ఈ సమస్యలతో పాటు రాయలసీమలోని కరువు వలసల కారణంగా కర్నూలు జిల్లాలో విద్యార్థులు డ్రాపౌట్లుగా మారుతూ చదువుకు దూరం అవుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు రాజేష్, రమేష్, వినయ్, పరమేశ్,వినోద్, పాల్గొన్నారు

## భజన బృందం, మేళతాళములతో బిషప్ ఊరేగింపుకు పర్మిషన్ కోరిన సంఘ ప్రతినిధులు

పోరుమామిళ్ల, అక్టోబర్ 11 ( పల్లె వెలుగు పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. శ్రీనివాసులు గారిని మర్యాద పూర్వకంగా కలిసి, ఈ నెల 16వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని పాత బస్టాండ్ (వైఎస్ఆర్ సర్కిల్) నుండి పరిశుద్ధ పేతురు మరియు పరిశుద్ధ పౌలు దేవాలయం వరకు భజన బ ృందం, మేళతాళములతో బిషప్ సంతోష్ ప్రసన్న రావు గారి ఊరేగింపును నిర్వహించేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్ బాబు, కమిటీ సభ్యులు మరియు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు.

## నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమనిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపిఎస్ .

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల సబ్ డివిజన్ నందు రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాలలో తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని నంద్యాల ఏ ఎస్ పి హెచ్చరించారు.ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయదారులకు, సంబందిత అదికారులకు నంద్యాల ఏ ఎస్ పి ఆదేశించారు.దీపావళి పండుగ నేపథ్యంలో నంద్యాల ఏ ఎస్ పి ఆదేశాలతో ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అనే విషయమై పోలీసు అదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుంది. నంద్యాల సబ్ డివిజన్ నందు దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి.బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అక్రమంగా




టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా సమాచారం అందించాలని, ఉంచుతామని నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం.జావళి ఐపిఎస్ విజ్ఞప్తి చేశారు.

# ఆపద సమయంలో శక్తి యాప్ ఆయుధం



**మహానంది, పల్లె వెలుగు** మహిళలకు ఆపద సమయంలో శక్తి యాప్ ఆయుధంగా పనిచేస్తుందని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డీఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థినులకు శక్తి యాప్, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు, చైన్ స్నాచింగ్, 7993485111, 1098, 112,1930, గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్క విద్యార్థిని కచ్చితంగా శక్తి యాప్‌ను తమ తల్లిదండ్రుల ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని ఆపద సమయాలలో పోలీసుల సహాయాన్ని పొందాలని తెలిపారు.శక్తి యాప్‌ను వినియోగిస్తున్న సమయంలో శక్తి ఆప్లో ఎస్ఓఎస్ కాల్స్ అనే ఆప్షన్ ను ఎంపిక చేయడం ద్వారా, బాధితుల లైవ్ లకేషన్ పోలీసులకు చేరవేయబడుతుందని, క్షణాల్లో పోలీసులు అక్కడికి చేరుకుని సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల శక్తి టీం సభ్యులు వెంకటేశ్వర్లు, రఫీ, మహిళా పోలీస్ స్నేహలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ1 లక్ష116 ల విరాళం.

**రుద్రవరం.పల్లె వెలుగు :** శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివ ృద్ధికి దాతలు రూ 1 లక్ష 116ల విరాళం అందజేశారు. శనివారం ఆలయ చైర్మన్ సింగతల మధుసూదన రెడ్డి మాట్లాడుతూ రుద్రవరం మండలం కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లె పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివ ృద్ధికి నంద్యాల పట్టణ వాస్తవ్యులు రాజారావు- వసంత సుందరి దంపతులు రూ1 లక్ష 116 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగనరసింహులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు

## అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూలు పల్లె వెలుగు క్రైమ్ అక్టోబర్ 11**బిట్ కాయిన్ పెట్టుబడుల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, అన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు శనివారం తెలిపారు. బిట్ కాయిన్లో రూ. 5 వేలు పెట్టుబడి పెడితే మూడు గంటల్లోనే రూ. లక్ష అయ్యింది. కావాలంటే కింద ఉన్న స్రీన్షాట్లు చూడండి అంటూ కొత్త నంబర్లు లేదా తెలిసిన వ్యక్తుల నంబర్ల నుండి మీకు లింకులు వస్తున్నాయా జాగ్రత్త



అది సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తించండని ఈ తరహా వచ్చిన లింకు తెరిచి పెట్టుబడి పెట్టండి అని మీకు సందేశం వస్తే.. ఏమాత్రం ఆలోచించకుండా లింకు తెరిచి పెట్టుబడి పెడితే అంతే సంగతులు. పెట్టుబడులు పెడితే లాభాలు వస్తున్నాయంటూ ఫాలోవర్లకు నకిలీ లింకులు పంపిస్తున్నారు. పెట్టుబడులు పెట్టాలంటూ, బిట్ కాయిన్, క్రిప్టో కరెన్సీలలో మదుపు చేస్తే లాభాలంటూ స్నేహితులకు సందేశం పంపిస్తారు.మోసపోయాక గుర్తిస్తున్నారు... నమ్మించేందుకు లాభాలు వచ్చినట్లు కొన్ని ఫొటోలు చూపిస్తారు. కొందరు ఆ సందేశాలు చూసి లింకు ద్వారా రూ.లక్షల్లో నగదు పెడుతున్నారు. తొలుత లాభాలు వచ్చినట్లు చూపించే నేరగాడు భారీగా సొమ్ము పెట్టాక డబ్బు తిరిగి తీసుకునేందుకు వీలు లేకుండా చేస్తాడు. ఖాతా నిర్వహించే అసలు వ్యక్తికి ఫోన్ చేసినప్పుడు మోసపోయామని బాధితులు గుర్తిస్తున్నారు. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ఎట్టి పరిస్థితుల్లో వాటిని నమ్మకండిముఖ్యంగా టెలిగ్రామ్ ఫేస్బుక్ లో డబ్బులు ఇన్వెస్ట్ చేసేదానికి లింక్ వస్తే అసలు క్లిక్ చేయకూడదు.అలా క్లిక్ చేస్తే సున్నితమైన మీ డేటా వాళ్ల చేతిలోకి వెళ్తుంది కనుక ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయడానికి ప్రయత్నించకండిఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ 1930 హెల్ప్ లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. అదేవిధంగా లో ఫిర్యాదు చేయాలని, ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు విజ్ఞప్తి చేశారు.

# దళిత రైతు పంట పొలాన్ని దున్ని కంచ వేసిన ఘటన



**బి కోడూరు, అక్టోబర్ 11 ( పల్లె వెలుగు)** కడప జిల్లా బి కోడూరు మండలం ఐ త్రంపేటలో చోటుచేసుకుంది. బద్వేల్ నియోజకవర్గంలో రోజురోజుకు పెరిగిపోతున్న భూ సమస్యలు, క్షేత్రస్థాయిలో రెవెన్యూ డివిజనల్ అధికారి విచారిస్తున్న మండల స్థాయిలో రెవెన్యూ అధికారుల అలసత్వం వలన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందంటూ ప్రజలు వాపోతున్నారు. ఐత్రం పేట గ్రామానికి చెందిన కొట్టం నాగయ్య అనే దళిత రైతు 1581/2 సర్వే నెంబర్ పొలం 72 సెంట్లు పత్తి పంట సాగు చేసుకుని తన భూమి పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని గత పది సంవత్సరాలుగా సాగులో ఉండగా, సిద్దు పోలిరెడ్డి, 1640/1 లో 2.65 ఎకరాల భూమి తనదని మా భూమి సాగు చేశావు కాబట్టి మీకు భూమి లేకుండా చేస్తామంటూ పోలిరెడ్డి మరియు అతని కుమారుడు నాగయ్య ను బెదిరించి గత రెండు నెలలుగా పత్తి పంటకు నీరు పెట్టనీయకుండా పొలం లేకపోవుటకు దారి ఇవ్వకుండా తన మనసులతో బెదిరిస్తూ, సర్వే చేసిన అధికారులు నాకున్న భూమి నీ పొలంలోకి కూడా వస్తుందని, నోటీసీ ఇవ్వకుండా తన మంది మార్బలంతో పొలంలోకి వచ్చి పత్తి పంట తో సహా గత రాత్రి దున్నివేసి కంచెను వేసి తన అనుకున్న పని చేశాడని దళిత రైతు నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 10 ఎకరాల భూమి కలిగిన పోలిరెడ్డి, ఉన్నతాధికారిగా ఉద్యోగం చేస్తున్న పోల్ రెడ్డి కుమారునికి ప్రభుత్వ భూమిని ఎలా మంజూరు చేశారని బాధితుడు రెవెన్యూ అధికారులను అడిగినా ఫలితం శూన్యం, రెవెన్యూ అధికారులు సర్వే ను కూడా వాళ్లకి అనుకూలంగా సర్వే చేసి ఇచ్చి, ఆన్లైన్ ఎలా చేసుకున్నా, రికార్డ్ లో ఉన్న వారికే న్యాయం చేస్తామంటూ రెవెన్యూ అధికారులు చెప్పినట్టు సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలుగజేసుకొని సక్రమమైన సర్వే నిర్వహించి నా భూ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని బాధిత కుటుంబం ప్రభుత్వం మరియు అధికారులను కోరుకుంటుంది.

# తానే.. మేలిముసుగు వేసి..!

## తెదేపాలో వైసీపీ కోవర్టులదే హవా ఒంటిమిట్టలో "శకుని" రాజకీయం కూటమి కొలువులో రాజకీయ చిచ్చు ఆందోళనలో తెలుగు తమ్ముళ్లు

**ఒంటిమిట్ట అక్టోబర్ 11 పల్లెవెలుగు ప్రతినిధి:** 2024 వ సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు కూటమిగా ఏర్పడి ఘన విజయం సాధించి చరిత్ర స ృష్టించిన విషయం పాఠకులకు విధితమే. ఈ విజయంతో రాష్ట్రవ్యాప్తంగా ఇకపై వైకాపా రౌడీరాజకీయానికి తావుండదని, శాంతియుతంగా ప్రజాపాలన సాగించొచ్చని, ఇటు పార్టీ కార్యకర్తలకు అటు ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు ఆశపడ్డారు. అయితే రాజంపేట నియోజకవర్గ పరిధిలోని ఒంటిమిట్ట మండలంలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా వైసీపీ కోవర్టులు వైసీపీ కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలిచి వారి పనులను దగ్గరుండి చేసిపెడుతూ, ఒంటిమిట్టలో కూటమి కొలువులోని నాయకుల మధ్య చిచ్చుపెట్టి "శకుని" రాజకీయం చేయడం చూసి తెలుగు తమ్ముళ్ళు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జరిగిన ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల సమయంలో వైకాపా నుండి పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ బలపడేందుకు కూటమి నాయకులు వారికి సాదరంగా స్వాగతం పలికారు. జడ్పీటీసీ ఎన్నిక ఫలితం వెలువడ్డ తరువాత వైకాపా కోవర్టులు తమ నిజస్వరూపం బయటపెట్టి కూటమి నాయకులు ఆందోళన చెందే విధంగా వ్యవహరిస్తున్నారన్న బలమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**వైకాపా విధేయుడుగా...** ఒంటిమిట్ట మండల పరిధిలోనీ ఓ పంచాయితీకి చెందిన వైకాపా నాయకుడు జడ్పీటీసీ ఎన్నికల సమయంలో తెలుగుదేశంపార్టీ కండువా వేసుకుని అధికారపార్టీ విధివిధానాలకు కట్టుబడకుండా వైకాపా విధేయుడుగానే వ్యవహరిస్తున్నాడని బలమైన ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ ప్రబుద్ధుడు ఇటీవల మండల పరిధిలోని మంటపంపల్లె గ్రామానికి చెందిన వైకాపా నేతను తానే నేరుగా మండల పరిషత్ కార్యాలయానికి తీసుకువచ్చి, అతని పని చేసిపెట్టడం కోసం ఎంపీడీవోతో గట్టిగా వాదించడం పెద్ద చర్చనీయాంశమైంది. ఈ వైకాపా కోవర్టు ఈ విధంగా ప్రవర్తించడం వెనుక నిన్నటికినిన్న మండలంలోని గొల్లపల్లి గ్రామపొలం సర్వే నెంబర్ 78 లోని ప్రభుత్వభూమిని రోజుల తరబడి దున్నేసి.. దాదాపు 40 ఎకరాలు డోజరుతో చదునుచేసి.. ఆపై ప్రభుత్వభూమి చుట్టూ సిమెంట్ పిల్లర్లు నాటి ముళ్లతంతితో "కంచె"వేసి ప్రభుత్వభూమిని కబ్జా చేయుటకు యత్నించిన గొల్లపల్లి భూమాఫియా నేత హస్తం వున్నట్లు తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. ఆ భూమాఫియా నేత హస్తం లేకుంటే ఈ వైకాపా కోవర్టు అంత ధైర్యంగా ముందుకు వచ్చి కుళ్ళు రాజకీయం చేయలేడని వాపోతున్నారు. ఈ విషయం తెలుగుదేశం కార్యకర్తలు జీరి?ంచుకోలేకపోతున్నారు. వైకాపా కోవర్టు ప్రవర్తించిన విధానంపై మండల తెలుగుదేశం నాయకులు మండిపడుతున్నారు. అసలు మండలంలో ఏమి జరుగుతోందని పార్టీ అభివ ృద్ధి కోసం నిజాయితీగా కష్టపడుతున్న టిడిపి నాయకులు చేస్తున్న క ృషి వైకాపా కోవర్టుల వల్ల బూడిదలో పోసిన పన్నీరు లాగా అయిపోతోందని తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఒక పంచాయతీలో చెత్తను తరలించే ట్రాక్టర్ డ్రైవర్‌ను ఉన్నఫలంగా తొలగించి, అతని స్థానంలో వైకాపా మద్దతుదారుని నియమించడం చర్చనీయాంశమైంది. ఈ చర్యకు స్థానిక అధికారులు కూడా వైకాపా కోవర్టుకు అనుకూలంగా వ్యవహరించారని తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. ఒంటిమిట్ట మండలంలో తెలుగుదేశం పాలన కొనసాగుతోందా లేక వైకాపా పాలన కొనసాగుతోందా అని తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే అంకితభావం గల తెలుగు తమ్ముళ్లు పార్టీకి దూరమవుతారనే ఆందోళన




వ్యక్తమవుతోంది. ఒంటిమిట్ట మండల రాజకీయాల్లో వైకాపా కోవర్టులు చెలరేగిపోతున్న ఈ పరిస్థితిపై పార్టీ అధిష్ఠానం వెంటనే ద ృష్టి సారించాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారు. నిజమైన కార్యకర్తలను పట్టించుకోక, వైకాపా నీడల్లో నడిచే వారికి ప్రాధాన్యం కల్పిస్తే, వారు తెలుగుదేశంపార్టీని బలహీనపరచే ప్రమాదం పొంచి ఉందని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నా, ఒంటిమిట్టలో వైకాపా కోవర్టులు అధికారాన్ని చుట్టేసి రాజకీయ వ్యవస్థను తమ చెప్పుచేతుల్లో వుండేలా చేసుకొంటున్నారని ఆరోపిస్తున్నారు. అసలైన కార్యకర్తలను పక్కనపెట్టి, వైకాపా నీడలో నడిచే నాయకులకు ప్రాధాన్యత కల్పించడం చూస్తే పార్టీకి గడ్డురోజులు దాపురించినట్లేనని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్ఠానం ఒంటిమిట్ట మండలంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా వైకాపా కోవర్టులు సాగిస్తున్న ఆగడాలపై ద ృష్టిసారించి తెలుగుదేశం పార్టీ బలహీన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలుగు తమ్ముళ్లు కోరుకుంటున్నారు.

# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



**పోరుమామిళ్ల, అక్టోబర్ 11 (పల్లె వెలుగు):** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీకి చెందిన కొండా సుబ్బారెడ్డి, రామలక్ష్మి గార్ల ఏకైక పుత్రుడు చి. సుబ్బారెడ్డి గారితో బద్వేలు లక్ష్మీ రెడ్డి, అరుణావతి గార్ల ద్వితీయ పుత్రిక చి. ల. సా. సాయి వేణి గార్ల వివాహ వేడుకలు ఈరోజు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, తులసి సురేష్, కాశీనాయన మండల పార్టీ అధ్యక్షులు హనుమంతు రెడ్డి, పార్టీ నాయకులు పుల్లారెడ్డి, సుబ్రహ్మణ, ఎంపీటీసీ మహబూబ్ పీరా, గంగయ్య, మాల కొండయ్య, శ్రీనివాసులు రెడ్డి, యూత్ లీడర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, జిల్లావిద్యార్థి విభాగంఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి మోడీ సభను విజయవంతం చేద్దాం

**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 11** ఆదోని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, ఈ నెల 16వ తేదీన కర్నూలులో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" సభను విజయవంతం చేయడానికి ఆదోని నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్త ృత స్థాయిలో సమన్వయం చేసుకుంటూ గ్రామ గ్రామాల్లో ప్రచారం ప్రారంభించారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు కలిగే మేలును వివరించడంతో పాటు పెద్ద ఎత్తున జన సమీకరణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర?యించారు.శనివారం ఉదయం పెద్ద హరివనం మరియు సంతే కుడ్లూరు గ్రామాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు క్లస్టర్, బూత్, యూనిట్ మరియు కుటుంబ సాధికార సమితులతో సమావేశాలు నిర్వహించారు.సంతే కుడ్లూరు గ్రామం టిడిపి నాయకులు మల్లికార్జున, కేశప్ప, వీరేష్‌బీ బిజెపి నాయకులు మల్లికార్జున, ఎల్లప్ప, ఈరన్న పాల్గొన్నారు.పెద్ద హరివనం కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, సొసైటీ చైర్మన్ శేశిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బసవరాజ్, మాజీ ఎంపిటిసి నాగరాజు, సయ్యద్ బాషా, గర్జిలింగప్ప, సిద్ధ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోయే మోడీ సభ విజయవంతం కావడానికి కావలసిన ఏర్పాట్లు, ప్రజా చైతన్య కార్యక్రమాలు, బూత్ స్థాయిలో సమన్వయ పద్ధతులపై చర్చించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతీ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, వీరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# దైవనామ స్మరణ బ్రతుకులకు ధన్యతను చేకూర్చుతుంది

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తితిదే

## ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 11**నందవరం మండలంలో టీ ,సోమల గూడూరు గ్రామంలో దైవ నామస్మరణ బ్రతుకులకు ధన్యత చేకూర్చుతుందని, సన్మార్గ వర్తనులు కావాలంటే ప్రతి వ్యక్తికి దైవభక్తి ఉండాలని అటువంటి దైవభక్తి అలవడాలంటే గుడి, బడి, ఆచార్యుడు ఈ మూడు మూల బిందువులని, ఇవి పవిత్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భగవన్నామ విశిష్టతపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు కె.రుక్మాంగధరెడ్డి, కే ఆనంద రెడ్డి, గ్రామ సర్పంచ్ యం.గోవిందు, ఆలయ ధర్మకర్త తెలుగు వీరేష్, టి.లక్ష్మన్న, గురురాజ, శ్రీనివాసులు, టి గోపాల్, టి రామచంద్ర, టి నాగేష్, బుడ్డ గోకారి, రామలింగప్ప, తిక్కయ్య పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు జడ్జిపై దాడి చేసిన లాయర్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య

**భారతదేశ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయి పైకి ఓ మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ షూ విసిరేసి చేసిన దాడి ప్రజాస్వామ్య రాజ్యాంగం పైన జరిగిన దాడిగానే బావిస్తూన్నామని , అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు.**



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 11** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జాతీయ అవార్డు గ్రహీత పుల్ల మల్లయ్య మాట్లాడుతూ భారతదేశ అత్యున్నతమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయి పైకి అడ్వకేట్ రాకేష్ కిషోర్ షూ విసిరి దాడికి ప్రయత్నించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు . భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయి పై దాడికి పాల్పడిన ఢిల్లీ కోర్టు న్యాయవాది రాకేష్ కిశోర్ పై దేశ ద్రోహం కేసు పెట్టి, అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ సంఘటన ను అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు . నిమ్న జాతి వర్గానికి చెందిన వ్యక్తి భారత సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా పని చేయడం గిట్టని మతోన్మాది ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. సిజెఐ బిఆర్ గవాయి పై ఇలాంటి మతోన్మాద ఉన్నత చదువులు చదివిన రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ సభ్య సంస్కారం లేకుండా షూ విసిరి అవమాన పర్చిన అడ్వకేట్ ఆ వృత్తికే గౌరవం లేకుండా చేశాడన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించి ముఖ్యంగా దీనికి భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చేసి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్, మండల నాయకులు వంతడుపుల సారంగపాణి, జీడి సంపత్, బండారి రాజు, అంబేద్కర్ యువజన సంఘం మొగుళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్ , బండారి బిక్షపతి, చెరిపెల్లి సురేందర్, బండారి రాజయ్య, బండారి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల నిర్వాహణకు రూ. 7 లక్షల రూపాయల విరాళం అందజేసిన.. పవన్ కుమార్ రెడ్డి



**కల్వకుర్తి,అక్టోబర్ 11, పల్లె వెలుగు దినపత్రిక:** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామంలో నిఘా నేత్రాల ఏర్పాటుకు మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి రూ. 7 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని తాను వ్యక్తిగతంగా రూ.7 లక్షల రూపాయలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశానని పేర్కొన్నారు. గ్రామ భద్రతకు ముందడుగు వేసిన పవన్ కుమార్ రెడ్డి ని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజాముద్దీన్ మరియు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

## మొగుళ్లపల్లి మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 11** ఈరోజు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో వ్యవస్థాపక అధ్యక్షులు గౌ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ గావాయి పై దాడిచేయడం యావత్తు దళిత జాతి పై దాడి జరిగింది అని దాడి చేసిన వారి పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకొని వారి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు ఇందుకు నిరసనగా ఈ నెల 13వ తేదీన భూపాలపల్లి లో కలెక్టరెట్ ముట్టడిని జయప్రదం చేయాలని మొగుళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలనుండి అధిక సంఖ్యలో పాలుగొని కలెక్టర్ ముట్టడిని జయప్రదం చేయాలని అయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు. సారంగపాణి జీడి సంపత్ మంగళపెల్లి శ్రీనివాస్ మొగిలి తదితరులు పాలుగోన్నారు

# స్థానిక ఎన్నికలపై ముందుకు వెళ్లొచ్చన్న హైకోర్టు.. కానీ వన్ కండీషన్




**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 ( పల్లె వెలుగు ) :** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. 42 శాతం బీసీ రిజర్వేషన్లను హైకోర్టు అడ్డుకున్న విషయం తెలిసిందే. స్థానిక ఎన్నికలపై నోటిఫికేషన్ విడదలవ్వగా.. దానిపై కూడా హైకోర్టు స్టే విధించింది. తాజాగా.. హైకోర్టే స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లొచ్చని శుక్రవారం అర్ధరాత్రి (అక్టోబర్ 10) ఆర్డర్ కాపీ జారీ చేసింది. గడువు తీరిన స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు పాతవిధానం ప్రకారం ఎన్నికల సంఘం ముందుకు వెళ్లవచ్చని ఆర్డర్ కాపీలో హైకోర్టు పేర్కొంది. రిజర్వేషన్లపై 50 శాతానికి మించొద్దని సూచించింది.

**కేసులు, రూ.12.86 లక్షల టాక్స్ వసూలు** దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా గుర్తించి ఎన్నికలకు వెళ్లవచ్చని 2022లో సుప్రీంకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు గుర్తుచేసింది. 42 శాతం బీసీ రిజర్వేషన్లను హైకోర్టు నిలిపివేయడంతో.. దామాషా సీట్లను ఓపెన్ కేటగిరీ కింద గుర్తించి.. ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకు వెళ్లవచ్చని స్పష్టం చేసింది. ఇక్కడ దామాషా సీట్లు అంటే.. ఎన్నికలలో ముఖ్యంగా పంచాయతీలు, స్థానిక సంస్థలు లేదా పార్టీలలో సీట్లను ప్రాపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతి ప్రకారం కేటాయించడం. దీనిని "దామాషా" (%ఋఋఋంష్ఋ%) పద్ధతి అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఓటు షేర్ లేదా జనాభా ఆధారంగా సీట్లు విభజిస్తారు. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ కాపీలో.. వికాస్ కిషన్ రావు గవాలి కేసును పరిగణనలోకి తీసుకుని జీఓ9,41,42లను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు పేర్కొంది. ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ నంబర్ 9 జారీ చేయడంతో రిజర్వేషన్లు 67 శాతానికి చేరతాయన్న కోర్టు.. జీఓ జారీ చేయకముందుకు ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం, ఓబీసీలకు 25 శాతం.. మొత్తం 50 శాతం రిజర్వేషన్లు ఉన్నాయంది. ఆ రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చునని తెలిపింది. కాగా.. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. హైకోర్టు ఆర్డర్ కాపీ ఆధారంగా.. బీసీ రిజర్వేషన్లపై విచారణ చేయాలని స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

# ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభం



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి/ అక్టోబర్ 11 ( పల్లె వెలుగు ) :** సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ.ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కలెక్టర్ బాదావత్ సంతోష్ చర్యలు.ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో కార్యక్రమం.ఈ నెల 13వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభం. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా తాత్కాలికంగా వాయిదా.ప్రస్తుతం ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయినందున తిరిగి ప్రారంభం.ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కరించనున్న కలెక్టర్ బాదావత్ సంతోష్.

# ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన ప్రారంభం

**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ అక్టోబర్ 11 ( పల్లె వెలుగు ) :** రైతులు వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలి ౹ కలెక్టర్ బాదావత్ సంతోష్నాగర్ కర్నూల్ జిల్లా రైతాంగానికి లాభదాయకంగా మారనున్న "ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా వర్చువల్గా పథకం ప్రారంభంఢిల్లీ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో పథకానికి శ్రీకారంనాగర్ కర్నూల్ జిల్లా కూడా మొదటి దశలో ఎంపిక ౹ కలెక్టర్ బాదావత్ సంతోష్పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కలెక్టర్ సంతోష్, కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు విష?వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు11 శాఖలలోని 36 పథకాలను సమ్మిళితం చేస్తూ కొత్త పథకం అమలు ౹ కలెక్టర్ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మెరుగైన నీటిపారుదల సౌకర్యాలు ౹ పీఎం ధన్ ధాన్య కృషి యోజన ప్రధాన లక్ష్యంమార్కెట్ యాక్సెస్ పెంపు, వైవిధ్యభరిత పంటల ప్రోత్సాహం ౹ రైతులకు మెరుగైన ధరలు సాధ్యమవుతాయివాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించే స్థిరమైన వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టబడతాయిసాగునీటి ప్రాజెక్టుల నీటితో సంవత్సరానికి మూడు పంటలు పండించే అవకాశం ౹ కలెక్టర్గ్రామ స్థాయిలో నిల్వ, సరఫరా గొలుసు బలోపేతం ౹ వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలపాడి పశువులు, గొర్రెలు, కోళ్ల పెంపకం వంటి అనుబంధ రంగాలపై రైతులు దృష్టి పెట్టాలిరైతుల ఆదాయం రెట్టింపు దిశగా ప్రధాని నరేంద్ర మోదీ నూతన పథకాలు విష?వర్ధన్ రెడ్డివ్యవసాయ ఉత్పాదకత, నీటిపారుదల, రుణ సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టిరూ.42,000 కోట్ల విలువైన రెండు ప్రధాన పథకాలకు ప్రధాని శంకుస్థాపనపప్పుధాన్యాల స్వయం సమృద్ధి మిషన్ ప్రారంభం ౹ ప్రధాని మోదీ రైతులు బాగుంటేనే దేశం సుభిక్షం ౹ ప్రధాని నరేంద్ర మోదీవ్యవసాయ రంగంలో ప్రభుత్వ ప్రాధాన్యతతో అనేక పథకాలు అమలు రైతుల ప్రయోజనాలకే ప్రతి పథకం కేంద్రం ౹ ప్రధాని మోదీ స్పష్టం పథకం అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు పాల్గొన్నారు పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో భారీగా రైతుల హాజరు.



# భజన బృందం, మేళతాళములతో బిషప్ ఊరేగింపుకు పర్మిషన్ కోరిన సంఘ ప్రతినిధులు



**పోరుమామిళ్ల, అక్టోబర్ 11 ( పల్లె వెలుగు)** పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ డి. శ్రీనివాసులు గారిని మర్యాద పూర్వకంగా కలిసి, ఈ నెల 16వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పట్టణంలోని పాత బస్టాండ్ (వైఎస్ఆర్ సర్కిల్) నుండి పరిశుద్ధ పేతురు మరియు పరిశుద్ధ పౌలు దేవాలయం వరకు భజన బృందం, మేళతాళములతో బిషప్ సంతోష్ ప్రసన్న రావు గారి ఊరేగింపును నిర్వహించేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్ బాబు, కమిటీ సభ్యులు మరియు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా సాధన కోసం జీపు జాతా

## ఆదోని జిల్లా సాధన కమిటీ జేఏసీ కన్వీనర్ నూర్ అహ్మద్.



**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 11** నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక నాయకులు ఈరోజు ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం నియోజకవర్గ కేంద్రాలలో పర్యటించి మెయిన్ రోడ్డులలో ప్రచారం చేయడం జరిగింది. కరపత్రాలు పంచటం జరిగింది. ప్రజలకు ఆదోని జిల్లా వస్తే ఈ యొక్క ఐదు నియోజకవర్గాలలో ఎలాంటి లాభం ఉండబోతుంది, ప్రజల జీవితాలు ఎలా మారుతాయి, ఎలా అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని కూలంకషంగా వివరించడం జరిగింది. స్థానికులు పూర్తి మద్దతు ప్రకటించడం మాకు చాలా ఉత్సాహాన్నిచ్చింది. అందరూ స్వఛ్ఛందంగా ఈ ఉద్యమంలో రావడం శుభపరిణామం. ఖచ్చితంగా ప్రజలంతా ఏకమై ఆదోని జిల్లా సాధించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూరాంబాద్ ఆదోని జిల్లా సమితి నాయకులు నరేంద్ర యాదవ్ కుబేర స్వామి,సద్దాం హుసేన్, షకీల్, హాఫీజ్,పరమేశు, ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమంతు బండారి నాయకులు ఆదినారాయణ తదితరుల పాల్గొన్నారు.




# ఆదోని జిల్లాతో పత్తికొండ అభివృద్ధి

## - పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ.




**ఆదోని పల్లె వెలుగు అక్టోబర్ 11** ఆదోని జిల్లా సాధన లో భాగంగా నేడు జీపు యాత్ర కార్యక్రమం ద్వారా ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక నాయకులు ఈరోజు ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం నియోజకవర్గ కేంద్రాలలో పర్యటించి మెయిన్ రోడ్డులలో ప్రచారం చేయడం జరిగింది. పత్తికొండ లో అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు కరపత్రాలు పంచటం జరిగింది. పత్తికొండ ప్రజలకు ఆదోని జిల్లా వస్తే ఈ యొక్క ఐదు నియోజకవర్గాలలో ఎలాంటి లాభం ఉండబోతుంది, ప్రజల జీవితాలు ఎలా మారుతాయి, ఎలా అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని కూలంకషంగా వివరించడం జరిగింది. స్థానికులు పూర్తి మద్దతు ప్రకటించడం మాకు చాలా ఉత్సాహాన్నిచ్చింది అని నాయకులు తెలియజేశారు. వారు మాట్లాడుతూ కొత్త కొత్త వారు ఈ ఉద్యమంలో రావడం శుభపరిణామం. ఖచ్చితంగా ప్రజలంతా ఏకమై ఆదోని జిల్లా సాధించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు, సిపిఐ నాయకులు అడ్వకేట్ కృష?, టీడీపీ నాయకులు తిరుపాల్, ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ నూర్ అహ్మద్, ఆదోని జిల్లా సమితి నాయకులు నరేంద్ర యాదవ్ కుబేర స్వామి,సద్దాం హుసేన్, షకీల్, హాఫీజ్,పరమేశు, ఎమ్మార్పీఎస్ నాయకులు హనుమంతు బండారి, నాయకులు ఆదినారాయణ తదితరుల పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి



**వెల్దండ ,అక్టోబర్ 11, పల్లె వెలుగు దినపత్రిక:** విద్యుత్ షాక్ కు గురై ఆవు మృతి చెందిన ఘటన శనివారం వెల్దండ మండల పరిధిలోని అల్లం తోట బావి తండాలో జరిగింది. ఇస్లావత్ జైపాల్ నాయక్ కు చెందిన పాడి ఆవు మేత మేసుకుంటూ ప్రమాదవశాత్తు శనివారం సాయంత్రం 4:30 గంటలకు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు ఖరీదు 1 లక్ష 30 వేల రూపాయలకు కొన్నానని రైతు రోధిస్తున్నాడు. ట్రాన్స్ఫార్మర్ దిమ్మె కిందికి ఉండడం వల్ల, ట్రాన్స్ఫార్మర్ కు చుట్టూ రక్షణ కవచం లేకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించి,అదనపు పని భారాలు తగ్గించాలి.సీఐటుయు డిమాండ్




**నాగర్ కర్నూల్ ప్రతినిధి/ అక్టోబర్ 11 (పల్లె వెలుగు ):** ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ కార్మికులకు ప్రభుత్వం విడుదల చేసిన మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని,అదనపు పని భారాలు తగ్గించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయు జిల్లా కార్యాలయంలో జరిగిన స్వీపర్ల మండల కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ లకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు ఐనప్పటికి కార్మికులకు అందజేయడంలో జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పెండింగ్ వేతనాలపై ఇదివరకే కలెక్టర్ గారి ద ృష్టికి రెండుసార్లు తీసుకెళ్లిన ఫలితం లేకపోయిందన్నారు. ఇచ్చే అతి తక్కువ వేతనాలను ప్రభుత్వం సక్రమంగా ఇవ్వడం లేదని, ప్రభుత్వం నుంచి వేతనాలు మంజరై రెండు నెలలు కావొస్తున్న కార్మికులకు ఇవ్వడం లో అధికార యంత్రాంగం అలసత్వం ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. విద్యాశాఖ అధికారులు కార్మికుల హాజరు శాతన్ని తీసుకోవడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.వేతనాలు సక్రమంగా చెల్లించకపోగా జాబ్ చార్ట్ లో లేని పనులు చేయిస్తూ అదనపు పని భారలతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు వేతనాల కోసం కలెక్టర్ కార్యాలయం, %ఐజూ, జూూ% కార్యాలయాల చుట్టూ ఇంకా తిరగవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికార యంత్రాంగ సమన్వయ లోపం వల్ల కార్మికులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు వెంటనే విడుదల చేయాలని, అదనపు పని భారలు తగ్గించాలని, ఇప్పటికైనా కలెక్టర్ గారు స్పందించి వేతనాలు వెంటనే అందించే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు రఘు,కార్మికులు సంతోషమ్మ, మల్లమ్మ భాగ్యమ్మ,బుచ్చమ్మ సువర?,తస్లీమ, హాజీరా బేగం సువర?,శారదమ్మ పద్మ, సరోజమ్మ గోపెమ్మ శ్రీనివాస్,బుచ్చన్న హన్మంతు తదితరులు పాల్గొన్నారు.ధన్యవాదాలతో ఉప్పేర్ నరసింహ సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జోగులాంబ గద్వాల జిల్లా

# బీసీలకు చట్టప్రకారం 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు ఇవ్వక పోతే రాష్టం అగ్నిగుండమే

## అమ్రాబాద్ బిజెపి సోషల్ మీడియా రంగినేని సురేష్



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి/ అక్టోబర్ 11 ( పల్లె వెలుగు ) :** బీసీలను కాంగ్రెస్ పదేపదే మోసం చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అని చెప్పినప్పుడే జీవో ఇచ్చి చేతులు దులుపుకోవద్దని చెప్పాం.అయినా కాంగ్రెస్ అదే పని చేసింది. ఇప్పుడు హైకోర్టు అనుమానాలు నివ ృత్తి చేయడంలో విఫలమైంది. ఇప్పటికైనా బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది అమ్రాబాద్ బిజెపి సోషల్ మీడియా రంగినేని సురేష్తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల నోటికాడి కుడు గుంజుకుంది .78 సంవచారాల భారతదేశ చరిత్రలో బీసీలు వెనకకు నెట్టివేయబడుతున్నారు ఇన్ని సంవత్సరాల చరిత్రలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేస్తూ వచ్చింది భారత దేశంలో. అదే విధంగా తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అంటే బీసీ ఎజెండా తప్ప వేరే మార్గం లేదని.42 శాతం లోకల్ బాడీ రిజర్వేషన్.ప్రభుత్వ కాంట్రాక్ లో రిజర్వేషన్ .ప్రభుత్వం రాష్ట బడ్జెట్ లో ప్రతి సంవత్సరం 20000 కోట్ల కేటాయింపు తదితర హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధి మరియు రేవంత్ రెడ్డి చిత్త శుద్ధి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలకు అర్థం అయింది. రేవంత్ రెడ్డి చేతిలో ఉన్న మంత్రి పదవులు.కార్పోరేషన్స్ ఛైర్మన్స్ మరియు బడ్జెట్ లో నిధుల కేటాయింపు మాత్రం తన సామాజిక వర్గం.మరియు ఆధిపత్య వర్గలకు ఇవ్వడం జరుగుతుంది .బీసీ సమాజం మీద రేవంత్ రెడ్డి కి ఏ మాత్రం గౌరవం ప్రేమ లేదు.బీసీ లు ఇక నుండి అయిన రాజ్య అధికారం కోసం ఉద్యమం చెయ్యాలి ఈ కార్యక్రమలో బీసీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# నవంబర్ 8న బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ బీసీ రాజకీయ రాష్ట్ర మహాసభలు

## 78 ఏండ్లగా బీసీలను మోసం చేస్తున్న అగ్రవర్ణ పాలకులు చట్టసభల్లో బిసిల దామాషా ప్రకారం వాటా కోసం పోరాటం కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

## బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్

## కడప ప్రెస్ క్లబ్ లో బీసీ రాజకీయ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు



**కడప జిల్లా బ్యూరో అక్టోబర్ 11 పల్లె వెలుగు** బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ బీసీ రాజకీయ రాష్ట్ర మహాసభల జయప్రదం చేయాలని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ కడప %ఎంతీ% ప్రెస్ క్లబ్ లో బీసీ రాజకీయ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 సంవత్సరాల నుండి బీసీలను ఓట్లు వేసే ఓటర్ గా మార్చి కులగణన చేపట్టకుండా 7 శాతం అగ్రవరా?లే 90శాతం ఉన్న బీసీలను రాజ్యాధికారనికి దూరం చేశారాని మండిపడ్డారు ఇప్పటి వరకు ఎంతో మంది సామాజిక ఉద్యమకారులు బడుగు బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలు చేశారు. కానీ నిజంగా దేశంలో వున్న కులాల వారి జనాభాలో అగ్రకులాల చేతిలోనే ఆర్థిక, రాజకీయ, సామాజిక ఆధిపత్యం అంతా వుంది... 90%గా ఉన్న వెనుకబడిన వర్గాలు దారుణమైన స్థితిలో ఉన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి గెలిచింది 10%గా ఉన్న అగ్రకులాలే. 90% శాతంగా ఉన్న క్రింది కులాలవాళ్ళు ఎన్నికలకు దూరంగా, ఓటర్లుగా మాత్రమే మిగిలారు... అసలు దేశంలోని పార్లమెంట్, అసెంబ్లీలలో ప్రాతినిధ్యం లేనప్పుడు ఏ విధంగా ఈ 90% వెనుకబడిన వారికి న్యాయం జరుగుతుంది. 10 శాతం మంది పార్లమెంట్, అసెంబ్లీలలో ఉండబట్టే ఆ వర్గాలకే ఉన్నత పదవులు, వేలకోట్ల కాంట్రాక్టులు, ఉన్నత ఉద్యోగాలు. దేశంలో ఏ ప్రభుత్వ కాంట్రాక్టు అయినా రైల్వే, రహదారి, ఓడరేవు ఇలా ఏదైనా వాళ్ళే కాంట్రాక్టర్స్... దేశంలో ఎక్కడైనా వ్యాపారాల్లో వాళ్లదే ఆధిపత్యం... కార్పొరేట్ సంస్థలు వాళ్ళవే... దేశంలో పెద్ద పరిశ్రమలు వాళ్ళ చేతుల్లోనే... మీడియా, ఫార్మసి, సినిమా, రియల్ ఎస్టేట్... అక్కడ పనిచేసే ఉద్యోగులు మాత్రం ఈ 80 శాతం ఉన్న వర్గాలవాళ్లు... ఇన్ని ఏళ్ల వెనుకబాటు తనమే ఇప్పటి పరిస్థితికి నిదర్శనం. మరోవైపు భారతీయ సమాజం ప్రతి పల్లెలో సామాజికంగా అణిచివేయబడి, వివక్షతకు గురవుతున్నారు. ఎన్నో రకాలుగా దాడులకు గురవుతున్నారు. వీటన్నింటికి ఒకటే పరిష్కారం కులగణన జరిగాలి. కులల వారీగా చట్టసభల్లో ప్రాధాన్యత ఇవ్వాలి... అప్పుడే వెనుకబడిన 90 శాతం మందికి న్యాయం జరిగేటట్లు చట్టాలు చేసుకోవడానికి వీలవుతుంది... అన్ని రకాల అసమానతల నుండి విముక్తి కలుగుతుంది. నాడు బ్రిటీష్ దొరలు ఇండియా పాలనలో ఆరుసార్లు 1881 నుండి 1931 వరకు దేశంలో ఉన్న దాదాపు 6500 కులాలను కుల ఆధారిత జనగణన ద్వారా లెక్కలు చేశారు. కానీ భారతదేశంలో స్వదేశీ పరిపాలన అమలులోకి వచ్చిన తర్వాతే కుల ఆధారిత జనగణన చేయకుండా కుట్రలు చేస్తున్నారు. మన దేశంలో చెట్లకు, పుట్టలకు, జంతువులకు, క్రిమికీటకాలకు కూడా లెక్కలు ఉన్నాయి. కానీ బిసి ప్రజలకు మాత్రం లెక్కలు లేకుండా పాలకులు కుట్రలు చేశారు. 2011లో యు.పి.ఏ. ప్రభుత్వం హయాంలో సోషియో ఎనకామిక్ కాస్ట్ టెస్ట్ సెన్సెస్ జనాభా లెక్కలు చేసినా, వాటిని బయటపెట్టలేదు. ఆశలు అడియాశలు అయి, దేశంలో బిసిల పరిస్థితి పెనంపైనుంచి పొయ్యిలో పడ్డట్టయ్యింది. ఎన్నోసార్లు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు బిసిలకు పెంచాలి అని మేధావులు, ఉద్యమకారులు కోర్టులో కేసులు వేసినప్పుడు కులాల జనాభా లెక్కలు ఉంటే రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచవచ్చు అని పలుమార్లు వెల్లడించింది. అయినా ఈ ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లయినా లేదు. బిసి ఓటు బ్యాంకు కావాలి కానీ, బిసి కులాల గణన, బిసిల సంక్షేమం ఈ ప్రభుత్వాలకు అవసరం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బిసి కులగణన చేసి బిసి ప్రజల హక్కులు, బిసిల వాటా విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో బిసిలకు న్యాయం చేయాలని, దేశవ్యాప్త ఉద్యమంగా తీసుకెళుతామని దేశవ్యాప్త కులగణన చేయాలని, చట్టసభల్లో బిసిల వాటా కోసం డిమాండ్ చేస్తూ పార్లమెంట్లో ప్రాతినిధ్యం ఉన్న అన్ని ప్రధాన పార్టీలు, ప్రతిపక్ష నాయకులు చట్టసభల్లో బిసిల దామాషా ప్రకారం వాటా కోసం గళం విప్పాలి.చట్టసభల్లో బిసి రిజర్వేషన్ల సాధనకోసం..దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన సాధనకోసం..మహిళా రిజర్వేషన్లలో ఓబిసి మహిళలలకు సబ్కోటా సాధనకోసం..విద్య, ఉద్యోగ రంగాల్లో బిసిలకు 50% రిజర్వేషన్ల సాధనకోసం.. కేంద్ర ప్రభుత్వం కేబినెట్లో ప్రత్యేక బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు సాధనకోసం..బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ల సాధనకోసం..బిసి విద్యార్థులకు 100% ఫీజు రీయంబర్స్మెంట్ సాధనకోసం..జాతీయ స్థాయి ఓబిసి సబ్ప్లాన్ సాధనకోసం.. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు రద్దు సాధనకోసం.. భారతదేశంలో మరో బిసి స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైంది. బిసి ప్రజలారా ఇకనైనా మనకు జరుగుతున్న మోసాన్ని, అన్యాయాన్ని ప్రశ్నిద్దాం, మేమెంతో మాకంత అని నినాదిద్దాం. ఈ నేపథ్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవంబర్ 8వ తేదీన కడప వేదికగా జరిగే బిసి రాజకీయ చైతన్య రాష్ట్ర మహాసభ జయప్రదానికి భవిష్యత్తు ఉద్యమాలకు బిసి యునైటెండ్ నేషనల్ ఫ్రంట్ కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జాతీయ చేతి వ ృత్తుల ఐక్యవేదిక పార్టీ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున, జనతా దళ్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, బీసీ మహా సభ నేత పెంచలయ్య, అడ్వకేట్ షాలయ్య, బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు వంశీ యాదవ్, ప్రధాన కార్యదర్శి లంబోధర, ఉపాధ్యక్షులు శివ, సాంబయ్య,సుమన్ తదితరులు పాల్గొన్నారు

## బిసి ఫ్రంట్ ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షుడిగా గూడూరు రామచంద్ర నియామకం.



**కడప అక్టోబర్ 11, పల్లె వెలుగు బ్యూరో** ఉమ్మడి కడప జిల్లా బిసి ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడిగా గూడూరు రామచంద్ర నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి రమణ మూర్తి నియామక పత్రాన్ని గూడూరు రామచంద్ర కు అందజేశారు ఈ నియామక పత్రంలో జిల్లాలో బీసీల సమస్యల పట్ల అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు అంతేకాకుండా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక శాతం పోటీ చేసేటట్లు క ృషి చేయాలని కోరారు రాష్ట్రంలో బీసీల కోటాను పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక సీట్లను బీసీలకు అలాగే అత్యంత వెనుకబడిన కులాల వారికి కేటాయించాలని కోరారు బీసీల హక్కులను బీసీలపై జరుగుతున్న దాడులను బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వ ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా రామచంద్ర పనిచేయాలని కోరారు ఈ సందరరేగా రామచంద్ర మాట్లాడుతూ తనకు కేటాయించిన పదవికి న్యాయం చేస్తానని తనకు ఇచ్చిన బాధ్యతను విస్మరించకుండా ప్రజల కోసం ముందుండి పోరాడుతానని తనకు ఈ బాధ్యతను కేటాయించిన అద్దంకి రమణమూర్తికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు త్వరలోనే జిల్లా వ్యాప్తంగా పర్యటన చేసి జిల్లా కమిటీని వేస్తానని ఎన్నికల్లో అత్యధికంగా సర్పంచులను నిలబడేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు ఇతర బీసీ సంఘాలను కలుపుకొని బీసీ ఐక్య ఉద్యమం చేస్తానని ఈ సందరరేగా రామచంద్ర తెలిపారు త్వరలో ఎన్నికల ద ృష్ట్యా జిల్లా వ్యాప్తంగా చైతన్యం తీసుకువచ్చే విధంగా జాతా కార్యక్రమాలను చేపడతానని తెలిపారు ముఖ్యంగా రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను దౌర్జన్యాలను గుర్తించి పోరాటం చేస్తానని ఈ సందరరేగా తెలిపారు

## వెల్దండ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.. కసిరెడ్డి



**వెల్దండ ,అక్టోబర్ 11 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలో హైదరాబాద్ , కల్వకుర్తి ప్రధాన రహదారి సమీపంలో ఉన్న దర్గాలో ఆమనగల్లు మండలానికి చెందిన ఓ మహిళ భక్తురాలు నిర్వహించిన దర్గా పూజలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .దర్గా నిర్వాహకులు ఎమ్మెల్యేకు దర్గా సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. పూజా సామాగ్రి గంధం కలశంతో ఎమ్మెల్యే చాదర్ లను , పూలమాలలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, బచ్చు రామక ృష?, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఎండి రషీద్, ఎండి అలీ, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, ఎలా పుల్లయ్య,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముదిగొండ రమేష్, యువ నాయకుడు గుద్దేటి కిష్టాల్, దాసరి మహేష్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలను పూడ్చరూ...



**వెల్దండ ,అక్టోబర్ 11 , పల్లె వెలుగు దినపత్రిక:**వెల్దండ లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారులు గుంతల మయంగా మారాయి. వెల్దండ మండల కేంద్రం నుండి గుండాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అవడంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులు మోడల్ స్కూల్ విద్యార్థులు, జిల్లా పరిషత్ హై స్కూల్ కి వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. రోడ్డు వెంట విద్యార్థులు నడవలేని దయనీయమైన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా.. ప్రేమ సాగరం ఏకగ్రీవ ఎన్నిక



**వెల్దండ, అక్టోబర్ 11, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన ప్రేమ్ సాగర్ నాగర్ కర్నూల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ .. జిల్లాలో టెన్నికాయిట్ క్రీడల అభివ ృద్ధికి క ృషి చేస్తానని , ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులను, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఈ క్రీడల వైపు మళ్ళిచేందుకు క ృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రేమ్ సాగర్ ను పలువురు గ్రామస్తులు అభినందించారు.

## ఉపాధి కూలీలకు ఈ-కేవైసీ తప్పనిసరి: ఎంపీడీఓ



**వెల్దండ,అక్టోబర్ 11, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండలం లోని ఉపాధి హామీ కూలీలందరూ ఆధార్ ఈ -కేవైసీ ని తప్పనిసరిగా సాఫ్ట్ వేర్ లో అప్లోడ్ చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణ్ నాయక్, ఏపీవో ఈశ్వర్ జీ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేర్కొన్నారు. వివిధ గ్రామాలలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఉదయం ,సాయంత్రం వేళల్లో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ఈకేవైసీ ని పూర్తి చేయాలని ఆదేశించారు. లేనిపక్షంలో ఫీల్డ్ అసిస్టెంట్ల పై తగిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన నిందితుడు రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలి.

## పిక్కిలి వెంకటేశ్వర్లు.

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి.

**నందికొట్కూరు అక్టోబర్ 11** సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను శిక్షించాలని సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.శనివారం నాడు సిపిఐ ( ఎంఎల్) పార్టీ ఆధ్వర్యంలో నందికొట్కూర్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి చెరుకుచెర్ల గాబ్రియల్ అధ్యక్షత వహించారు ఈ సందరరేగా జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ గారిపై దాడి భారత రాజ్యాంగం పైన దాడి అని న్యాయవాది రాకేష్ కిషోర్ తక్షణమే అరెస్టు చేయాలని అత్యున్నత స్థాయికి ఎదిగిన ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళిత మేధావి బి ఆర్ గవాయ్ గారి ఎదుగుదలను సహించలేకపోతున్నారని అందులో భాగంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేశారని ఇది భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే ఇలాంటి దుర్మార్గపు దాడులకు పాల్పడుతుంటే ఇక సామాన్య ప్రజా ప్రజలకు రక్షణ ఉంటుందో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం ఉన్మాది అయిన రాకేష్ కిషోర్ కు మద్దతుగా నిలిచి న్యాయవ్యవస్థలో వాదించే దానికి లేకుండా సభ్యత్వం రద్దు చేశామని చెప్పడం కంటితుడుపు చర్య అని న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడి ప్రపంచ మానవాళిపై రాజ్యాంగం పై దాడి అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు. ఎస్ బి బి లక్ష్మీదేవి మణికుమారి,మిడుతూరు మండల కార్యదర్శి ఎం శేఖర్ బంగ్లా మండల కార్యదర్శి బి ఏసన్న టీ.నరసింహులు కిసాన్ మహాసభ నాయకులు శ్రీరాములు వి సుధాకర్ కార్మిక సంఘం నాయకులు టి నరసింహులు నాగేశ్వరరావు వడ్డే రాజు. దాసు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం ద్వారా జిల్లాకు ఎంతో లబ్ధి..







### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ
### పీఎం ధన్-ధాన్య కృషి యోజన కింద అమలుతో జిల్లా అభివృద్ధికి ఎంతో ఉపయోగం
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 11 పల్లె వెలుగు** శనివారం న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి) నుంచి నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉండి కృషి విజ్ఞాన కేంద్రం సమావేశ మందిరం నుండి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతులు ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం ప్రారంభించిన పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని, రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని, రైతులు ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, గత ప్రభుత్వాలు రైతాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం, వారికీ రెట్టింపు ఆదాయాన్ని పెంచడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నేడు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నమన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. రైతాంగం వరితోపాటు ప్రత్యామ్నాయ పంటలైన పప్పు ధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. భారతదేశం నేడు ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని, శాస్త్ర సాంకేతిక రంగాల పురోభివృద్ధిలో ముందున్నమన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం పప్పు ధాన్యాల దిగుమతికి 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. కావున రైతాంగం పప్పు ధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరిస్తే దిగుమతులు తగ్గించుకోవచ్చు అన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించిందని ఈ పథకాన్ని వినియోగించుకొని అదనంగా ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన రైతులను కోరారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ పథకం అమలుకు దేశవ్యాప్తంగా 100 జిల్లాలను ప్రత్యేకంగా ఎంపిక చేశారు అన్నారు. దీనిలో భాగంగా మన రాష్ట్రంలో నాలుగు జిల్లాలలో అమలుకు వర్తింపు చేశారు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అన్నమయ్య, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో ఈ సంవత్సరం నుండి అమలు జరుగుతుందన్నారు. వ్యవసాయ ఉత్పాదకత పెంచడం, ఆధునిక సాగు పద్ధతులు ప్రవేశపెట్టడం, నీటి వనరులను సమర్ధవంతంగా ఉపయోగించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. రైతులకు తక్కువ వడ్డీ రుణాలు, ప్రత్యామ్నాయ పంటలు వేయడం, సహజ వ్యవసాయం వ్యవసాయానికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మన జిల్లాకు మంచి ఫలాలు అందుతాయన్నారు. రైతులు వరి సాగుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన పప్పు ధాన్యాలను సాగు చేసి ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు రైతులకు తగు సూచనలు, సలహాలు అందించి వారికి నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. పీఏసీ చైర్మన్ భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ నేడు ప్రారంభించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమం రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగంలో రైతులు ఆధునిక సాగు విధానాలను పాటించాలన్నారు. ఆహార ధాన్యాలతో పాటు చిరుధాన్యాల సాగుపై కూడా రైతాంగం దృష్టి పెట్టాలన్నారు. రైతులు అంతర్గత పంటలు పండించేందుకు వ్యవసాయ అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు. మనం తినే వరి రకాలనే పండించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ ఉత్పత్తుల స్టాల్ ను, సమాచార కేంద్రాన్ని, కృషి విజ్ఞాన కేంద్ర ప్రాంగణంలో పెంచుతున్న పండ్ల మొక్కలు, పూల మొక్కలు, ఇండోర్ ప్లాంట్స్ ను, వరి రకాల ప్రదర్శన క్షేత్రాన్ని, వరి విత్తనోత్పత్తి క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఆనంద్ కుమార్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.మల్లికార్జునరావు, జిల్లాలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ ఆర్ పి అగ్రహారం సర్పంచ్ కనకదుర్గ, విద్యార్థులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.









## అహో బలం సినిమా పోస్టర్ ఆవిష్కరణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11,పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శనివారం అహో బలం సినిమా పోస్టర్ ను అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథ యతింద్ర మహాదేశికన్ స్వామి ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత, చిత్ర నిర్మాత శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ అహోబిలం పుణ్యక్షేత్రం యొక్క పవిత్రత గురించి అహో బలం చిత్రం నిర్మించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అహోబిలం దేవస్థానం సి ఇ ఒ సౌందరాజన్, ప్రధాన అర్చకులు కిడాంబీ వేణుగోపాలన్, స్థానిక అర్చకులు, అహో బలం చిత్రం డైరెక్టర్ జగదీష్, కో డైరెక్టర్ అజయ్, చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "భీమవరం సూపర్ జిఎస్టి బెనాట్ బజార్" ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

### అక్టోబర్ 13 నుండి అక్టోబర్ 19 వరకుఅక్టోబర్ 11 నంది పత్రిక భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ నందు ఏర్పాటు
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 11 పల్లె వెలుగు** సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా దసరా నుండి జిఎస్టి స్లాబులు తగ్గింపులపై ప్రచారాన్ని ప్రారంభించి కొనసాగించడం జరుగుచున్నదన్నారు. జిఎస్టి తగ్గింపుల ప్రచారాన్ని నాలుగు కేటగిరీలుగా విభజించి మూడు వారాలపాటు వివిధ వస్తువుల ప్రదర్శనలతో అవగాహన కలిగించే విధంగా ప్రచారాన్ని పూర్తి చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా అక్టోబర్ 13 నుండి అక్టోబర్ 19 వరకు భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ నందు జిల్లా యంత్రాంగం చొరవతో "భీమవరం సూపర్ జీఎస్టీ బెనాట్ బజార్" ను నిర్వహించడం జరుగుతుందని, బజార్లో వివిధ వస్తువులను తగ్గింపుపై అమ్మకాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు బజాజ్ తెరిచి ఉంటుందని, ప్రవేశం ఉచితం అని తెలిపారు. దీపావళికి ముందు ఈ ఉత్సవం నిర్వహించడం ద్వారా పన్ను సంస్కరణలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించడంతోపాటు, స్థానిక వ్యాపార భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేలా తోడ్పడుతుందన్నారు. వినియోగదారులకు పండుగ సీజన్ డిస్కౌంట్లు, కాంబో ఆఫర్‌లు, బోనాంజాలు కూపన్లు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇది దీపావళికి ముందు ఏర్పాటు చేయడం వలన స్థానిక వాణిజ్యం, వ్యవస్థాపకత మరియు వినియోగదారులకు లాభాలను పెంచడానికి దోహదపడుతుందన్నారు. జిల్లాలో తయారు చేయబడిన ఉత్పత్తులు, ఎం.ఎస్.ఎం.ఈ ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రదర్శించడంతోపాటు, రిటైలర్లు, తయారీదారులకు ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. మేక్ ఇన్ ఇండియా మరియు వోకల్ ఫర్ లోకల్‌తో అనుసంధానించబడిన "లోకల్‌ను కొనండి – స్థానికంగా నిర్మించండి" అనే స్ఫూర్తిని ప్రోత్సహించడానికి దోహదపడుతుందన్నారు. "భీమవరం సూపర్ జీఎస్టీ బెనాట్ బజార్" నందు ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు, ఎం ఎస్ ఎం ఈ లు, స్టార్టప్ లు, హస్తకళలు, చేనేత, వస్త్రాలు, ఫ్యాషన్ వస్తువులు, గృహోపకరణాలు, పుస్తకాలు, స్టేషనరీ, వ్యవసాయ పరికరాలు, వ్యవసాయ యంత్రాలు, గృహాలంకరణ, ఫర్నిచర్, పర్యాటకం, ఆతిథ్య ప్రదర్శనలు, ఆటోమొబైల్, తదితర వస్తువులను మెగా డిస్కౌంట్ తో అమ్మకాలు జరుగుతాయన్నారు. ప్రతి సాయంత్రం సాంస్కృతిక, వినోదం కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే పిల్లల ప్లే జోన్, ఫుడ్ కోర్టులు ఏర్పాటు కూడా ఉంటుందన్నారు. అక్టోబర్ 19 గ్రాండ్ ఫినాలేగా దీపావళి దియా లైటింగ్ వేడుక, రాఫెల్ డ్రాలు, బహుమతులు, లక్కీ బొనాంజాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. "భీమవరం సూపర్ జీఎస్టీ బెనాట్ బజార్" ను అన్ని శాఖల అధికారులు, వ్యాపార ప్రతినిధులు, వినియోగదారులు విజయవంతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పుస్తకాలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి: పవన్ కల్యాణ్

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 11పల్లె వెలుగు** లక్ష్మీ పురి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన పవన్పుస్తకాలు చదవడం వల్లే మానసిక పరిపక్వత వస్తుందన్న పవన్పవన్ కల్యాణ్ తన అభిమాన నాయకుడని చెప్పిన మంత్రి సత్యకుమార్పుస్తకాలు చదవడం ద్వారానే మానసిక పరిపక్వత సాధ్యమవుతుందని, తన జీవితంపై పుస్తకాల ప్రభావం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏ విషయంలోనైనా సమతుల్యత పాటించడం చాలా ముఖ్యమని, తన ఆలోచనలను ఇతరులతో పంచుకోవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి పూర్వ సహాయ సెక్రటరీ జనరల్ లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన 'ఆమె సూర్యుడిని కబళించింది' అనే పుస్తకాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పవన్ కల్యాణ్, సత్యకుమార్ యాదవ్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఒక పుస్తకం చదువుతున్నప్పుడు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటాం. ఏదైనా సాధించాలంటే పట్టుదల చాలా అవసరం. ఈ పుస్తకంలోని మాలతి పాత్ర నన్ను ఎంతగానో స్ఫూర్తినిచ్చింది. ఆ పాత్రలో ధైర్యసాహసాలు, మేధస్సు, స్వాతంత్ర్య కాలం నాటి భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు కనిపిస్తాయి" అని వివరించారు. తన తల్లి వంట గది నుంచే ప్రపంచాన్ని చూశారని గుర్తుచేసుకున్నారు. భారతీయ ఆలోచనా విధానం నుంచే తాను వచ్చానని, మన దేశంలో స్త్రీకి అత్యున్నత గౌరవం ఉందని పవన్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ మహిళా విభాగానికి 'ఝాన్సీ వీర మహిళ' అని పేరు పెట్టినట్లు గుర్తుచేశారు. ఇదే వేదికపై పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను త్వరలోనే అమలు చేయబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, "పవన్ కల్యాణ్ నా అభిమాన నాయకుడు. నేను ఈ రోజు మంత్రిగా కాకుండా



సాధారణ వ్యక్తిగా వచ్చి ఉంటే, మీ అందరితో కలిసి కింద కూర్చుని 'పవర్ స్టార్', 'ఓజీ' అని గట్టిగా అరిచేవాడిని" అని తన అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రి వ్యాఖ్యలతో సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## విజయవాడలో శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థాన బోర్డు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**విజయవాడ,చీఫ్ బ్యూరో అక్టోబర్ 11:పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థాన బోర్డు డైరెక్టర్లుగా నియమితులైన ఇద్దరు మహిళలు శనివారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి మన్నెం కళావతి ఈ పదవులకు ఎంపికై, విజయవాడలోని శ్రీ దుర్గా దేవి ఆలయంలో జరిగిన మహోత్సవంలో ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై, రాష్ట్ర మంత్రి కోలుసు పార్థసారథి శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మరియు కూటమినేతలతో కలసి ఇరువురినీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవం ఆలయ ప్రాంగణంలో భక్తి భావంతో నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "శ్రీ దుర్గా మల్లేశ్వరి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అత్యంత ప్రాచుర్యం పొందిన ఆలయాల్లో ఒకటి. దీని బోర్డు సభ్యులుగా నియమితులైన రమాదేవి మరియు కళావతి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నాను. తంగిరాల సౌమ్య గారు ఇరువురినీ శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, కూటమి నేతలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు,స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ వైవిశజ్ఞ రెడ్డి నిశ్చితార్థం

### హాజరైన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 11 పల్లె వెలుగు** చాగలమర్రి మండలం చిన్న భోదనం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వై.వి రమణారెడ్డి కుమార్తె చాగలమర్రి మండల టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వై వి శజ్ఞ రెడ్డి నిశ్చితార్థ కార్యక్రమం ఆళ్లగడ్డ పట్టణంలోని శిల్ప వెంచర్ లో ఏర్పాటు చేశారు. ఈ శుభ కార్యక్రమానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు బంధుమిత్రులు హాజరై కాబోయే నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. రుద్రవరం నంద్యాల సిరివెళ్ల దొర్నిపాడు ఉయ్యాలవాడల్లో జరిగిన పలు వివాహాల కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.



## అహో బలం సినిమా పోస్టర్ ఆవిష్కరణ

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 11,పల్లె వెలుగు** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శనివారం అహో బలం సినిమా పోస్టర్ ను అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప రంగనాథ యతింద్ర మహాదేశికన్ స్వామి ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత, చిత్ర నిర్మాత శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ అహోబిలం పుణ్యక్షేత్రం యొక్క పవిత్రత గురించి అహో బలం చిత్రం నిర్మించడం జరిగిందని సినిమాకు సంబంధించిన పోస్టర్ పాటను స్క్రీన్ ను పీఠాధిపతి చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అహోబిలం దేవస్థానం సి ఇ ఒ సౌందరాజన్, ప్రధాన అర్చకులు కిడాంబీ వేణుగోపాలన్, స్థానిక అర్చకులు, టిడిపి ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు,అహో బలం చిత్రం డైరెక్టర్ జగదీష్, కో డైరెక్టర్ అజయ్, చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ - సింగపూర్ మధ్య ఇండిగో నూతన విమాన సర్వీస్

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**
**- స్థానిక ప్రజల అవసరాన్ని తీర్చిన కేంద్ర మంత్రి.**
**- విజయవాడ వాసులకు హామీ ఇచ్చి కొద్ది రోజుల్లోనే సర్వీసు ఏర్పాటు.**
**విజయవాడ అభివృద్ధికి హద్దులు చెరిపేసిన రామ్మోహన్ నాయుడు, త్వరలో మరిన్ని గ్లోబల్ సిటీలకు కనెక్టివిటీ.**
**రామ్మోహన్ నాయుడు కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్న విజయవాడ వాసులు.**

విజయవాడ చీఫ్ బ్యూరోఅక్టోబర్ 11: పల్లె వెలుగు విజయవాడ చీఫ్ బ్యూరో విజయవాడ %--% సింగపూర్ మధ్య నూతన విమాన సర్వీస్‌ను ఇండిగో సంస్థ ప్రారంభించనుంది. ఈ సేవను విజయవాడ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలకమైన పాత్ర పోషించారు. తాజాగా ఈ సర్వీసుకు సంబంధించి వివరాలను రామ్మోహన్ నాయుడు మీడియాకు వెల్లడించారు. విజయవాడ నుండి వారానికి మూడు సార్లు మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసు ఉండనుందని.. ఈ నవంబర్ 15 నుండి ఈ ఇండిగో విమాన సర్వీసు ప్రారంభం కానుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ నుండి సింగపూర్ లోని ఛాంగీ విమానాశ్రయాల మధ్య నేరుగా వారానికి మూడు సార్లు ఈ విమాన సర్వీసు స్థానికులకు సేవలందించనుంది. కాగా ఇదే సర్వీసు విషయమై ఈ సంవత్సరం జులై 28వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన సమయంలో ప్రస్తావన వచ్చినట్టు రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ప్రవాసాంధ్రుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు.. వందరోజులలోనే సర్వీసును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. స్వరా?ంధ్ర 2047లో ప్రవాసాంధ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని రామ్మోహన్ నాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు.. తన విజన్ ను స్పష్టంగా అమలుచేస్తున్న నేపథ్యంలో విమానయాన అవసరాలు పెరగనున్నాయనీ.. భవిష్యత్ లో కోటికి పైగా ప్రవాసాంధ్రులు ప్రయాణాలు జరిపే అవకాశం ఉండటంతో ఇంటర్నేషనల్ కనెక్టివిటీని మరింత విస్త ృతం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ విమాన సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చారు. పౌర విమానయాన అభివృద్ధిలో విప్లవాత్మక ముందడుగుగావిజయవాడ ప్రాంతవాసులు, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, విద్యార్థి సంఘాలు.. ఈ సర్వీసు పట్ల ఆసక్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో స్థానికుల అభ్యర్థన, ఆలోచన మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించడంతో నూతన విమాన సర్వీసు ఏర్పాటుకు రామ్మోహన్ నాయుడు మరింత చొరవ తీసుకున్నారు. ఇది కేవలం విజయవాడకే కాకుండా, తూర్పు ఆంధ్ర ప్రజలకు కూడా వరంగా మారనుంది. సింగపూర్ వంటి అంతర్జాతీయ నగరానికి ప్రత్యక్ష కనెక్షన్ లభించడంతో విజయవాడ %--% గుంటూరు ప్రాంతాల విద్యార్థులకు, పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలకు,



పర్యాటకులకు నూతన అవకాశాలు ఏర్పడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ నగరం అమరావతి రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో ఈ ఇంటర్నేషనల్ కనెక్టివి మరింత లాభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగావకాశాల కోసం, ఉన్నత విద్య కోసం అంతర్జాతీయంగా ప్రయాణించే యువతకి ఇది గొప్ప వారధిగా మారనుంది. నూతన విమాన సర్వీస్ అందుబాటులోకి తెచ్చినందుకు స్థానికులు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా కింజరాపు రామ్మోహన్ నాయుడుకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ నుండి మల్టీపుల్ టైమింగ్స్‌తో ప్రయోజనం పొందేలా ఇండిగో సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ప్రజా విజ్ఞప్తులను ద ృష్టిలో ఉంచుకుని ఫ్లైట్ టైమింగ్స్‌ను రూపొందించడంపై అభినందనలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో విజయవాడ అభివ ృద్ధి సాధించేందుకు ఈ విమాన సర్వీసు దోహదపడుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ రూట్లు తెరవాలని స్థానికులు కోరుతున్నారు.

# హేలాపురి ఉత్సవం అర్థవంతంగా నిర్వహించాలి

**షాపింగ్ ఫెస్టివల్ లో పెద్ద ఎత్తున స్టాల్స్ ఏర్పాటు చేయాలి**
**అధిక మొత్తంలో కొనుగోలు చేసిన ముగ్గురికి బహుమతులు**
**ఉత్సాహ పరిచే సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించాలి**
**హేలాపురి ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**



ఏలూరు, అక్టోబర్, 11: సూపర్ జిఎస్టి... సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 19వ తేదీ వరకు ఏలూరు సర్. సి. ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించనున్న నిర్వహించనున్న హేలాపురి ఉత్సవం ప్రజలకు ఉపయోగపడేలా అర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సెల్వి అధికారులను ఆదేశించారు. హేలాపురి ఉత్సవం ఏర్పాట్లపై శనివారం సాయంత్రం అధికారులతో టెలి కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిఎస్టి ఫలాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు షాపింగ్ ఫెస్టివల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. షాపింగ్ ఉత్సవంలో పెద్ద ఎత్తున స్టాల్స్ ను ఏర్పాటు చేసేలా వర్తకులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలను మరింత ఉత్సాహపరిచేందుకు హేలాపురి ఉత్సవం సమయంలో అధిక మొత్తంలో షాపింగ్ చేసిన వారి పేర్లను ఉత్సవం చివరి రోజున డ్రా తీసి ముగ్గురికి బహుమతులు అందజేయాలన్నారు. హేలాపురి ఉత్సవ ఆవరణలో ఫుడ్ కోర్ట్ లు వంటివి ఏర్పాటుచేయాలనీ, చిన్న పిల్లలను ఉత్సాహపరిచే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా హేలాపురి ఉత్సవాలు నిర్వహించాలని, వర్షం వస్తే ప్రజలు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. జిల్లా అధికారులు అందరూ వారి కుటుంబ సభ్యులతో జిల్లా అధికారులు అందరూ వారి కుటుంబ సభ్యులతో హేలాపురి ఉత్సవాలలో పాల్గొనాలని చెప్పారు. హేలాపురి ఉత్సవం ఆవరణలో పటిష్టమైన భద్రతా చర్యలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వాణిజ్య పనులు శాఖ జాయింట్ కమిషనర్ నాగార్జున రావు, ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఏ భాను ప్రతాప్, వివి జిల్లా సమాచారం సేక ఏలూరు జిల్లాధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ( జిల్లా సమాచార శాఖ, ఏలూరు జిల్లా, ఏలూరు వారిచే జారీ చేయబడినది)

# రైతు సాధికారత లక్ష్యంగా సరికొత్త పథకాలు

**- సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలి**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 11 పల్లె వెలుగు రైతుల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు సరికొత్త పథకాలు ప్రవేశపెడుతున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో రూ. 24 వేల కోట్లతో ధన్ ధాన్య క ృషి యోజన (పీఎండీడీకేవై) పథకంతో పాటు రూ. 11,440 కోట్లతో పప్పు ధాన్యాల్లో ఆత్మనిర్రేతా మిషన్‌ను ప్రారంభించారు. అదేవిధంగా వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులను జాతికి అంకితం చేయడంతో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల్లో స్వయంసమ ృద్ధి, సుస్థిర ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వాలు వివిధ పథకాలు, కార్యక్రమాలు ప్రారంభిస్తున్నాయని.. వీటిపై అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగును లాభసాటిగా మార్చుకొని, ఆర్థికంగా ఎదగొచ్చని పేర్కొన్నారు. జిల్లాలో రైతులను ప్రక ృతి వ్యవసాయం దిశగా కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాడి రంగంలో మంచి వ ృద్ధికి అవకాశమున్న నేపథ్యంలో జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల్లో అందుకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధనకు గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.లివిజయవాడ నగరంలోని రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘ భవనం (రైతు నిలయం) నుంచి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఏర్పాట్లు చేయగా.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ జ్యోత్స్న, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార క్షేత్రంలో కొలువైన కొత్త పాలక మండలి..!

**-ఆలయ ఈవో ఏ.నాగ ప్రసాద్.**



నంద్యాల అక్టోబర్ 1 పల్లె వెలుగు బండి ఆత్మకూరు మండలం నల్లమల్ల అడవి ప్రాంతంలో వెలిసిన శ్రీ గంగా ఉమాసమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి దేవస్థానం నందు పాలక మండలి చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఈరోజు (శనివారం) అట్టహాసంగా జరిగింది. ఆలయ ముఖ మండపం ప్రాంగణంలో నంద్యాల డివిజన్ తనకి అధికారి పి.హరిచంద్రారెడ్డి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 11 మంది సభ్యులతో రెండు సంవత్సరాల కాలపరిమితికి పాలకమండలి ఏర్పాటు అయ్యింది. పాలకమండలి చైర్మన్‌గా అల్లే చెన్నారెడ్డి తోపాటు, సభ్యులుగా సుబ్బ లక్ష్మమ్మ, లక్ష్మీదేవి, గీత, దివ్య, బాల మద్దిలేటి, హేమలత, చంద్రశేఖర్, శేఖర్, మారాసు నారాయణ, వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం దేవస్థానం ఛైర్మన్ అల్లే చెన్నారెడ్డి మాట్లాడుతూ ఈ రోజు గొప్పగా ప్రమాణ స్వీకారం జరగటం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి సేవ చేసుకునే అవకాశం రావటం మా పూర్వీకుల సుక ృతమని పేర్కొన్నారు. పాలక మండలి సభ్యులం అందరం ఏక మాట మీద అందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భక్తులు స్వామివారి దర్శనానికి అధిక సంఖ్యలో వస్తుంటారు కనుక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటామని మరియు ఆలయ అభివ ృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందరరేగా తెలిపారు. తమకు ఈ అవకాశం రావటానికి కారణమైన శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డికి మరియు కూటమి నేతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారానికి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.



# వివాహానికి హాజరైన గంగుల బ్రదర్స్





ఆళ్లగడ్డప్రతినిధి అక్టోబర్ 11 పల్లె వెలుగు కోవెలకుంట్ల మండల కేంద్రం లోని క ృష? తేజ ఫంక్షన్ హాల్లో రుద్రవరం మండలం ఎర్రగుడిదిన్నె గ్రామ వాస్తవ్యులు జి సుదర్శన్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి గంగుల మనోహర్ రెడ్డి గంగుల సుదర్శన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి,, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నర్సింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వల ప్రక్రియలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

**భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ**

విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 11పల్లె వెలుగు బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను (%న్ఖుఅఝుతీఞ రాజూవతీఫ్అఅస్త్ర ాతీశీఎవసబతీవం-సాూ%) ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008 కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు ఒకదానికొకటి మరియు జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షిత దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గ ృహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు మరియు మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సింగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు. పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని (%అశీఅ-ంజుఖతీఎఙఅస్త్ర%) సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు (%ూాజు%) ధరించాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించకూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా మరియు వైద్య బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు మరియు తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లైసెన్స్ పొందిన తయారీదారులు అందరూ మార్గదర్శకాలను పాటించాలని, తద్వారా సురక్షితమైన పని వాతావరణాన్ని ఏర్పరచి, ప్రజా భద్రతకు భరోసా ఇవ్వాలన్నారు. భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డైరెక్టర్ జనరల్ పీవీ రమణ తెలియజేశారు.

## వివాహ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ.. పుట్టా మహేష్ కుమార్

ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్ 10:పల్లె వెలుగు పవిత్ర వివాహ బంధంతో ఒకటైన నూతన దంపతులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పరుగు రఘునాథ్ బాబు, నీలిమ దంపతుల కుమార్తె పూజితకు, ఎన్టీఆర్ జిల్లా మైలవరం గ్రామానికి చెందిన కరేటి శ్రీనివాస్ యాదవ్ (లేటు), పద్మజ కుమారుడు తరుణ్ నాగ సాయి తేజ తో వివాహం శుక్రవారం (అక్టోబర్ 10) రాత్రి నూజివీడు కొన్నంగుంట రోడ్డు లోని రోటరీ మండపం నందు ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తరపున ఆయన కార్యాలయ ప్రతినిధులు హాజరై వధూవరులను ఆశీర్వదించి, “మహేష్ అన్న పెళ్లి కానుక” బహుమతులను అందజేశారు.



# దేశ అభివృద్ధి మోదితో, రాష్ట్ర అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం

**ఈనెల 16న మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం**
**కురువ చైర్మన్ దేవేంద్రప్ప,టిడిపి యువ నాయకులు భూపాల్ చౌదరి,మారుతి నాయుడు**

ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 11,పల్లె వెలుగు భారతదేశ అభివ ృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ తోనే అలాగే రాష్ట్ర అభివ ృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప,తెలుగుదేశం యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, వెంకటేష్ చౌదరిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్ద హరివనం గ్రామంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప ఆధ్వర్యంలో తెలుగు యువత నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడులు సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర సరుకులను తగ్గించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీనేనని, దేశం కోసం నరేంద్ర మోడీ అనేక కృషి చేస్తున్నారని, అదే బాటలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు నడుపుతున్నారని గుర్తు చేశారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు అనేకంగా ఉపయోగాలు ఉన్నాయని దీనిని ప్రజలు ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 16న నరేంద్ర మోడీ కర్నూల్ పర్యటనను ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త ముందుండి ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కావున ఈనెల 16న నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని వారు నియోజకవర్గంలో ఉన్న ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# సమాన అవకాశాలతోనే సమాజ పురోగతి

**- బాలికా విద్య, సాధికారతకు సమష్టిగా కృషిచేద్దాం**
**డీఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం**



ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 11 పల్లె వెలుగు వివక్ష అనే దానికి తావులేకుండా బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని, బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందరరేగా శనివారం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాలకు ప్రత్యేక వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్వో లక్ష్మీనరసింహం మాట్లాడుతూ బాలికా విద్య, ఆరోగ్యం, హక్కుల పరిరక్షణబీ సామాజిక వివక్షను రూపుమాపడం, బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం తదితరాల్లో సమన్వయ శాఖల అధికారులు ప్రత్యేక ద ృష్టిపెట్టాలని కోరారు. గ్రామ స్థాయిలో బాలల సంక్షేమం, భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికల హక్కులతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు వివిధ రకాల పోటీలు కూడా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అతిథులు అంతర్జాతీయ బాలికా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీడీపీవో పి.భానుమతి, చైల్డ్ వెలోరే కమిటీ సభ్యులు రాధ కుమారి, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, సీఆర్ఏఎఫ్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి, సమగ్రశిక్ష అధికారి శిరీష రాణి, ఎంఈవో పుష్పలత, చిన్నారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా

# సాంస్కృతిక కార్యక్రమాలు

దేవస్థానం, శ్రీశైలం అక్టోబర్ 11(పల్లె వెలుగు దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (11.10.2025) లాస్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డాన్స్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ న ృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శంభోమహాదేవ, నమ:శివాయతే, భో..శంభో తదితర గీతాలకు ధన్యశ్రీ, మౌనిక, తేజస్విని, రామక ృష? తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.



# అప్పుతో గ్రామాన్ని ఎంతో అభివృద్ధి




## ప్రజా సేవకుడు మా శివప్ప
## దొడ్డనకేరి గ్రామంలో వైసీపీ నుండి టిడిపిలోకి వలస
## టిడిపి తోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

**ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 11,పల్లె వెలుగు** అప్పుతోనే మా గ్రామ అభివృద్ధి ఎంతో మెరుగుపరిచారని, ఇప్పటివరకు మా గ్రామంలో ఎవరు చేయలేని పనులు కూడా మా గ్రామ సర్పంచ్ పార్వతి శివప్ప లు చేశారని వైసిపి నుండి టిడిపిలోకి వచ్చిన గ్రామస్తులు నెంగి తిక్కన్న, తప్పిడి తిక్కన్న, బాలరాజు, మునిస్వాములు అన్నారు. శనివారం ఉదయం టిడిపి మండలాధ్యక్షులు శివప్ప ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సమక్షంలో దాదాపుగా వైసిపి నుండి 20 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన వారికీ మీనాక్షి నాయుడు టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం టిడిపి తీర్థం పుచ్చుకున్న నాయకులు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, టిడిపి మండలాధ్యక్షులు శివప్పను పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీలోకి చేరిన నెంగి తిక్కన్న, తప్పిడి తిక్కన్న, ఇమ్మానుయేల్ లు మాట్లాడుతూ మా గ్రామంలో గత 40 ఏళ్ల లేని అభివృద్ధిని నేడు శివప్ప అప్పు చేశారో లేకుంటే ఏం చేశారో గానీ మా గ్రామ అభివృద్ధి మాత్రం 100% చేశారని, ప్రజా నాయకుడు అంటే శివప్ప మాదిరి ఉండాలని వారు పేర్కొన్నారు. గ్రామంలో ఇంటింటికి కొలాయి, ప్రతి కాలనీకి సిసి రోడ్లు, ప్రతి ఇంటి ముందు వెలుగు ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలోని ఏ గ్రామంలో కూడా చేయని విధంగా గ్రామ సర్పంచ్ చేశారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కూడా తమ గ్రామంలో ఏ ఎన్నికలు జరిగినా టిడిపి జెండా ఎగడం ఖాయమని, గతంలో ఉన్న సర్పంచులు ఎలాంటి అభివృద్ధి చేయలేదని వారు పేర్కొన్నారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షులు శివప్ప మాట్లాడుతూ తన జీవితం ప్రజా సేవకు అంకితం చేస్తానని, తాను ఎప్పుడు కూడా ప్రజల పక్షాన నిలబడతానని, ప్రజల కోసం అప్పే కాదు జీవితాన్ని పనంగా పెడతానని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా తమ గ్రామానికి చేసిన విధంగా మండలానికి కూడా సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో టిడిపి మండల అధ్యక్షులు పదవినిచ్చి మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ను కలిసి వారు ఘనంగా సత్కరించారు. పార్లమెంట్ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి ను కలిసి వారు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా తెలుగుదేశం యువ నాయకులు మారుతి నాయుడు ను కూడా కలిసి వారు ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డనకేరి గ్రామ యువ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్ర,నాయకులు ఎమ్మిగనూరు రాజు, నెంగి బాలరాజు, తప్పిడి ఈరన్న, చిన్న, దమ్మిడి లక్ష్మన్న, షేకన్న, జీవన తదితర నాయకులు పాల్గొన్నారు.



## మార్కెట్ కార్యాలయంలో పీఎం ధన ధాన్య కృషి యోజన వీక్షించిన మార్కెట్ చైర్మన్.



**కేసముద్రం, అక్టోబర్ 11(పల్లె వెలుగు :** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన, పప్పు ధాన్యాల స్వావలంబన మిషన్ ప్రారంభ కార్యక్రమంపై రైతు సోదరులకు అవగాహన కార్యక్రమం కోసం మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఎల్ఈడి ఏర్పాటు చేయించారు. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతులు, మార్కెట్ పాలకవర్గం, అధికారులు, రైతుసంఘం నాయకులతో కలిసి వీక్షించారు. మార్కెట్ చైర్మన్ తో పాటు డైరెక్టర్ లు ఓలం రమేష్, చింతకుంట్ల యాదగిరి, కొట్టం రాము, జిల్లా రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, రైతుసంఘం నాయకులు పోలేపల్లి చెన్నారెడ్డి, కంచ వెంకన్న, మార్కెట్ అధికారులు అమర లింగేశ్వర్ రావు, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు గండి శ్రీనివాస్, పెదగాని రవి పాల్గొన్నారు.

## తుమ్మ సరోజన కుటుంబాన్ని పరామర్శించిన సమ్మిగౌడ్ చిలువేరు.



**కేసముద్రం, అక్టోబర్ 11పల్లె వెలుగు :** కేసముద్రం మున్సిపాలిటీ కిష్టాపురంకి చెందిన తుమ్మ పరమేశ్వర్ మాతృమూర్తి తుమ్మ సరోజన ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం సరోజన కుటుంబాన్ని సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత, కాంగ్రెస్ మండల నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి, సరోజన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి పరమేశ్వర్ కి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రంశెట్టి అశోక్, శాగంటి రాములు, మోడెం రాజు, రవి, శ్రీను మహేందర్, నాని, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన కూతురు.



**కేసముద్రం, అక్టోబర్ 11పల్లె వెలుగు :** కుమారులు లేని తండ్రి మరణించగా కూతురు తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన మనసును కలిచివేసే ఘటన కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన ముత్యం రమేష్(42) తన ఇంటి వద్ద మరణించగా, ఆయన కుమార్తె స్పందన తండ్రిపై అపారమైన ప్రేమతో, సంప్రదాయాలకు అనుగుణంగా తండ్రికి తలకొరివి పెట్టి చివరి కర్మలు నిర్వహించింది. ఈ సంఘటన నేటి సమాజంలో లింగ వివక్షకు విరుద్ధంగా, మహిళల భాగస్వామ్యాన్ని తెలియజేసే ఘటనగా నిలిచింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు ఆమె ధైర్యాన్ని అభినందిస్తున్నారు.

## కేసముద్రంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా.మురళి నాయక్.



**కేసముద్రం, అక్టోబర్ 11పల్లె వెలుగు ):** కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బైరు వెంకన్న కుమార్తె వంశీప్రియ వివాహం ఉదయ్ కుమార్ తో శనివారం మున్సిపాలిటీ పరిధిలోని గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో జరుగగా వివాహ వేడుకల్లో మహబూబాబాద్ శాసన సభ్యులు డా.భూక్య మురళి నాయక్ నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, పిసిసి మెంబర్ దశ్రు నాయక్, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్, మండల నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ నాయకులు సంపత్, పోలేపాక నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, గ్రామ అధ్యక్షులు మిట్టగడుపుల యాకుబ్, సారయ్య, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లతో న్యాయం.



**కేసముద్రం, అక్టోబర్ 11(పల్లె వెలుగు :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని, అది కేవలం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందని మహబూబాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ అన్నారు. శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్ స్టేషన్ తండ (ఎస్టీ కాలనీ)కి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గుగులోత్ సంగీత–వీరన్నల ఇంటి నిర్మాణ పనులలో భాగంగా దర్వాజకు పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో మహబూబాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాదావత్ పవన్ కళ్యాణ్ నాయక్ పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దర్వాజను ప్రతిష్టాపన చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని, ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యం.

### నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్.



**కేసముద్రం, అక్టోబర్ 11పల్లె వెలుగు :** ప్రస్తుత సమాజంలో కుల మత భేదాభిప్రాయాలు లేకుండా అందరికీ న్యాయ సేవలు అందేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలోని విద్యార్థినులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందించే ఉచిత న్యాయ సేవల కరపత్రాలను అందించి మాట్లాడుతూ పౌరులకు అందే న్యాయ సహాయం, న్యాయ ప్రక్రియలో న్యాయ సేవాధికార సంస్థ జవాబుదారీ తనం, పారదర్శకతను పాటిస్తూ ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందేలా క్షేత్రస్థాయిలో కృషిచేస్తున్నదని, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం, రాజీ పథకం, ఉచిత న్యాయ సహాయం, రైతులు సాగుచట్టాలు, న్యాయ సహాయం, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, లైంగికనేరాల నుండి పిల్లలను రక్షించే చట్టం, కుటుంబ తగాదాలు న్యాయ సహాయం, సమాచారహక్కు చట్టం, ర్యాగింగ్ నిషేధ చట్టం, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు, లోక్ అదాలత్, బాల్య వివాహాల నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్షిత, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత, సునీత, విద్యార్థినులు పాల్గొన్నారు.

## తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. శనివారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.



## ఢిల్లీ నుంచి చైనాకు డైరెక్ట్ ఫ్లైట్స్... ఇండిగో ప్రకటన

భారత్, చైనా మధ్య సుమారు ఐదేళ్ల విరామం తర్వాత విమానయాన సంబంధాలు మళ్లీ బలపడుతున్నాయి. ప్రముఖ బడ్జెట్ విమానయాన సంస్థ ఇండిగో ఈ దిశగా మరో కీలక ముందడుగు వేసింది. ఢిల్లీ నుంచి చైనాలోని గ్వాంగ్‌జౌ నగరానికి నవంబర్ 10 నుంచి రోజువారీ డైరెక్ట్ విమాన సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు శనివారం ప్రకటించింది. ఇండిగో వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ మార్గంలో ఎయిర్‌బస్ ఏ320 విమానాన్ని నడపనున్నారు. ఢిల్లీలో రాత్రి 9:45 గంటలకు బయలుదేరే విమానం, మరుసటి రోజు ఉదయం 4:40 గంటలకు గ్వాంగ్‌జౌ చేరుకుంటుంది. తిరిగి గ్వాంగ్‌జౌలో ఉదయం 5:50 గంటలకు బయలుదేరి, అదే రోజు ఉదయం 10:10 గంటలకు ఢిల్లీకి చేరుకుంటుంది. ఈ సర్వీసులకు సంబంధించిన టికెట్ల బుకింగ్ ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ప్రారంభమైనట్లు సంస్థ తెలిపింది. ఇటీవలే కోల్‌కతా నుంచి గ్వాంగ్‌జౌకు కూడా ఇండిగో విమాన సర్వీసులను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కొత్త సర్వీసులపై ఇండిగో గ్లోబల్ సేల్స్ హెడ్ వినయ్ మల్హోత్రా మాట్లాడుతూ, "కోల్‌కతా తర్వాత ఇప్పుడు ఢిల్లీ నుంచి కూడా చైనాకు కనెక్టివిటీని పెంచుతున్నందుకు సంతోషంగా ఉంది. ఈ సర్వీసుల పునరుద్ధరణ వల్ల ఇరు దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక సహకారం మరింత పెరుగుతుంది. వాణిజ్యం, పెట్టుబడులు, పర్యాటకం, విద్యా రంగాల్లో అవకాశాలు మెరుగుపడతాయని మేము విశ్వసిస్తున్నాం" అని వివరించారు. 2020 నుంచి ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష ప్యాసింజర్ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. ఇటీవలే భారత విదేశాంగ శాఖ ఇరు దేశాల మధ్య విమాన సేవలను పునఃప్రారంభించడానికి అంగీకారం కుదిరిందని ప్రకటించిన నేపథ్యంలో ఇండిగో ఈ నిర?యం తీసుకుంది. విమాన సేవలు మళ్లీ ప్రారంభం కావడం వల్ల ఇరు దేశాల వ్యాపార వర్గాలకు ప్రయాణం సులభతరం అవుతుందని, పర్యాటక రంగం కూడా పుంజుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరిన కేసముద్రం(వి) విద్యార్థులు.




**కేసముద్రం, అక్టోబర్ 11(పల్లె వెలుగు :** కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని కేసముద్రం విలేజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 47 మంది విద్యార్థులు శుక్రవారం విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా రామప్ప, లక్నవరం విహారయాత్రకు ముదిరెడ్డి రమాదేవి, ముదిరెడ్డి మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డిల సహాయ సహకారాలతో విజ్ఞానయాత్ర చేపట్టినట్లు పాఠశాల హెచ్ఎం చీకటి వెంకట్రాంనర్సయ్య తెలిపారు. టీజీఎస్ఆర్టిసి మహబూబాబాద్ డిపో మేనేజర్ ఆజ్ఞ మేరకు టూర్ ప్యాకేజీ ఆఫీసర్ ముదిరెడ్డి రఘోత్తం రెడ్డి పాల్గొనగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు, క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన విద్యను నేర్చుకొని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సంఘంలో మంచి పేరు తెచ్చుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత ఉత్తీర?త సాధించాలని, నేటి బాలలే రేపటి భారత పౌరులుగా దేశానికి, రాష్ట్రానికి, గ్రామానికి సేవ చేయాలని, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు విద్యార్థులకు సూచించారు. విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరిన కేసముద్రం(వి) విద్యార్థులు. 0ంతంతంత



# ప్రతి గ్రామానికి ప్రణాళిక ఉంటేనే అభివృద్ధి సాధ్యం.





**- రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు.**
**- ఏటూరు నాగారం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.**
**- కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**
**- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగుజిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11( పల్లె వెలుగు గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారం ప్రాంతం గతంలో చిన్న పల్లె టూరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని ప్రస్తుత కాలంలో రెవెన్యూ డివిజన్ గా, 5 మండలాలకు కేంద్రంగా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా, ప్రధాన కేంద్రంగా నిలిచిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.

ఏటూరు నాగారం కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ప్రజలు తమ రోజువారి అవసరాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఏటూరు నాగారం ములుగు రెండు ప్రాంతాల మధ్య బస్సు డిపో విషయంలో సమస్య తలెత్తిందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో రవాణా శాఖ మంత్రితో చర్చించి ఏటూర్ నాగారం ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నామని, ములుగు ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా కేవలం బస్సులు ములుగు ప్రాంతానికి వచ్చి హన్మకొండకు తిరుగు ప్రయాణం అవుతాయని, ఏటూరు నాగారం లో బస్ డిపో నిర్మాణం చేయడం ద్వారా ప్రతి బస్సు ఏటూరు నాగారం రావడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ఐదు మండలాలకు ఇక్కడి ప్రజలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని ఏడున్నర కోట్ల రూపాయలతో ఇక్కడ బస్ డిపో ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏటూరు నాగారం నుంచి గోదావరి నది వరకు రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో ఏటూరు నాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ ఏటూరునాగారంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దానికి సంబంధించిన నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందనితెలిపారు. జిల్లాలో ములుగు, ఏటూర్ నాగారం టౌన్ కేంద్రాలుగా ఉన్నాయని ఈ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే ఏటూరు నాగారం లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం గత ఎనిమిది నెలల ప్రయత్నాలు చేసి చివరికి వెజ్ నాన్ వెజ్ మార్కెట్కు నేడు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి పనులను చేపడతామని అన్నారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో సింగరేణి సంస్థ నుంచి ప్రత్యేక నిధులతో ఈ మార్కెట్ నిర్మాణం చేయడంజరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చ కామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది.

మంత్రాలయం అక్టోబరు11 (పల్లె వెలుగు ప్రతినిధి) ఒక యువజంట ఒక కొత్త ఇంటిలో చేరారు. వారు ప్రతి రోజు ఉదయం అల్పాహారం తింటున్నప్పుడు ఆమె వారి కిటికీ గుండా మంచి పొరుగు వారు ఉతికి తాడుపై ఆర వేసిన బట్టలను చూసి. ఆమె భర్తతో చూడండి ఆబట్టలు ఎంత మురికిగా ఉన్నాయో! ఆమెకు సరిగ్గా ఉతకడం రావడం లేదు. బహుశా ఆమెకు మంచి డిటర్జెంట్ కొనుక్కోవడం కూడా తెలియ దేమో. కానీ, ఆమె భర్త మౌనంగా వింటూ ఉండేవాడు. ఆమె ప్రతిరోజు అలాగే విమర్శిస్తూ ఉండేది. ఒకనెల తర్వాత, ఆయువతిఆతాడుపై శుభ్రంగా ఉతికి ఉన్న బట్టలను తన భర్తతో, ఆమె చివరకు సరిగ్గా ఉతకడం నేర్చుకుంది! ఆమెకు ఎవరు నేర్పించారో ఏంటో? అంది. ఆమె భర్త చిరునవ్వుతో ఇలా బదులిచ్చాడు, ఈరోజు ఉదయం నేను ముందుగా చేసిన పని మన కిటికీలను శుభ్రం చేయడమే అన్నాడు. ఈకథ నేర్పే పాఠాలుయువతికి పొరుగువారి బట్టలు మురికిగా ఆమెకు కనిపించాయి, కానీ అసలు సమస్య ఆమె కిటికీ ల్లోనే ఉంది. మనం ప్రపంచాన్ని మన అంతర్గత స్థితి ద్వారానే చూస్తాం. మన కిటికీలు శుభ్రంగా ఉన్నాయా? అని మనల్నిమనం ప్రశ్నించు కోవాలి. మన మనసులో ఉన్న పక్షపాతం, అహంకారం, అసూయ వంటివి మన చూపును మసకబారుస్తాయి. ఆమె భర్తతో వివాదానికి దిగకుండా, సరైనసమయంలో సమస్యను పరిష్కరించాడు. కొన్నిసార్లు. చెప్పడం కంటే చూపించడం మంచిది. కాబట్టి, ఇతరులను తొందర పడి విమర్శించడం లేదా తీర్పు చెప్పడం మానుకొండి, ముఖ్యంగా మీజీవిత దృక్పథం, కోపం, అసూయ, ప్రతికూలత, లేదా నెరవేరని కోరికల మసకతో కప్పబడి ఉండవచ్చు. నిజంగా మన తీర్పులు మన హృదయ స్థితిని ప్రతిబింబి స్తాయి. మనం స్వఛమైన దృష్టితో చూసిన అప్పుడే ఇతరులను నిజంగా అర్థం చేసుకోగలం.

# అరిషడ్వర్గాల నియంత్రణ ఎలా..?

మంత్రాలయం అక్టోబరు11 (పల్లె వెలుగు ప్రతినిధి) అరిషడ్వర్గాలైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు' అనే ఆరింటిని కలిపి అరిషడ్వర్గాలు అని అంటారు. ఈ అరిషడ్వర్గాలు అనేవి మనిషిని ఎంతటి క్రింది స్థాయికైన దిగాజారుస్తాయి. మనిషి పతనానికి మరియు ప్రకృతి వినాశనానికి కూడా ముఖ్యకారణం అరిషడ్వర్గాలే. ఈఅరిషడ్వర్గాలు ఎవరైతే కలిగి ఉంటారో వారి మనసు ఎప్పుడు స్వార్థం మరియు సంకుచిత భావాలే ఎక్కువగా కలిగి ఉంటాయి. దుఃఖానికి ఇవి మొదటి హేతువులు. ఈఅరిషడ్వర్గాల గురించి వివరంగా తెలుసుకుందాం. 1)కామము: %--%కామం అంటే కోరిక. ఇది కావాలి. అది కావాలి అని తాపత్రయ పడటం, అవసరాలకు మించిన కోరికలు కలిగి ఉండటము. 2)క్రోధము: క్రోధము అంటే కోపం. ఇది కోరిన కోరికలు నెరవేర నందుకు చింతించుతూ, తన కోరికలు నెరవేరనందుకు ఇతరులే కారకులని వారిపై ప్రతీకారము తీర్చుకోవాలని ఉద్రేకముతో నిర?యాలు తీసుకోవడము. 3.లోభము:లోభం అంటే కోరికతో తాను సంపాదించు కున్నది, పొందినది తనకే కావాలని పూచిక పుల్ల కూడా అందులోనుండి ఇతరులకు చెందగూడదని దానములు, ధర్మకార్యములు చేయక పోవడం. 4.మోహము :- తాను కోరినది కచ్చితంగా తనకే కావాలని, ఇతరులు పొందకూడదని అతి వ్యామోహం కలిగి ఉండటం, తానుకోరినది ఇతరులు పొందితే భరించ లేకపోవడం 5.మదం: %--% మదంఅంటే అహంకారం. ఇది తానుకోరిన కోరికలన్ని తీరుటవల్ల తన గొప్పతనమేనని గర్వించుతూ మరియెవ్వరికి ఈబలము లేదని ఇతరులను లెక్కచేయక పోవడము. 6. మాత్సర్యం: తాను కలిగిఉన్న సంపదలు ఇతరులకు ఉండగూడదని తనకు దక్కనిది ఇతరులకు దక్కకూడదని, ఒకవేళ తను పొందలేని పరిస్థితిలో ఆ వస్తువు ఇతరులకు కూడా దక్కకూడదనే ఈర్ష్య కలిగి ఉండటం. అరిషడ్వర్గాలు అంటే ఏమిటో తెలుసు కున్నాం. వీటిని మనం అదుపులో ఉంచితేనే మనం అనుకున్న స్థాయికి చేరతాం లేకపోతే వీటి బారిన పడి మనం పతనం అవ్వాల్సిన పరిస్థితి వస్తుంది. వీటిని జయించాలి (లేక అదుపులో ఉంచడం) అంటే ముఖ్యమైన ఆయుధం భగవంతుని సత్యమైన దివ్యమైన జ్ఞానం మాత్రమే. ఆదేవదేవుని జ్ఞానం ఎపుడు పొందుతామో, ఎప్పుడు తెలుసు కుంటామో, అప్పుడు అరిషడ్వర్గాలు అన్నియు సమస్తం మన మనసు నుండి సర్వం నశించి పోతాయి.

## 60 యేళ్ళు దాటారంటే మీరు చాలా అదృష్టవంతులు!



మంత్రాలయం అక్టోబరు11 (పల్లె వెలుగు ప్రతినిధి) 60యేళ్ళు దాటారంటే మీరు అదృష్టవంతులు. ఎందుకంటే 100 మందిలో 11 మంది మాత్రమే 60 దాట గలుగు తున్నారు. ఏడు మంది మాత్రమే 65 దాటి 70 చేర గలుగుతున్నారు. మీరు ఆనందంగా ఉండడానికి పది చిట్కాలు. దప్పిక అనిపించినా లేకున్నా నీరు తాగుతూ ఉండాలి. రోజు కనీసం రెండు లీటర్ల నీళ్లు తాగాలి. నీరు తాగడం శరీరంలోని ప్రతి అవయవానికి శక్తిని అంది స్తుంది. ఆడతారో, తిరుగు తారో, నాట్యంచేస్తారో మీఇష్టం కానీ కదులుతూ ఉండండి. లేకపోతే కీళ్ళు బిగుసుకు పోతాయి. చిన్న చిన్న నడకలు కూడా మీ శరీరానికి ప్రాణ వాయువుల లాంటివి. బ్రతకడానికి తినండి, తినటానికి బ్రతకకండి. పిండి పదార్థాలు తగ్గించి, ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న పోషకాహారం తినండి. ముఖ్యంగా రాత్రి పూట పిండి పదార్థాలు తగ్గించండి. వీలైనంత వరకు నడవండి లేదా సైక్లింగ్ చేయండి. వాహనం వాడకండి, వంద నుంచి రెండు వందల మీటర్లు అయినా నడవండి. మెట్లు ఎక్కండి, రాంప్ పై నడవండి ఇది హృదయానికి ఆరోగ్య దాయకంకోపం తగ్గించండి, తక్కువ మాట్లాడండి. మీఇంటి వద్ద కోప నిషేధ స్థలం అని బోర్డు పెట్టండి. అది మీ మనసుకు శాంతి, చుట్టూ ఉన్నవారికి సంతోషం ఇస్తుంది. ధనంపై వ్యామోహం వదిలి పెట్టండి. జీవనానికి అవసర మైనంత వరకు మాత్రమే డబ్బును సంపాదించండి. డబ్బువెంట మీరు పరిగెత్త కండి, డబ్బు మీవెంట పరిగెత్తేలా ఉండాలి. మీరు కోరుకున్నది దక్కకపోతే బాధపడకండి. దానిని మరచి పోండి, కొత్తదానిని కొత్తగా ప్రారంభించండి. ప్రతి నిరాశ ఒక కొత్త ఆశకి మార్గం చూపు తుంది. డబ్బు, తెలివి, సౌందర్యం, అధికారం, కులం, పదవి, వీటివల్ల అహంకారం పెరుగుతుంది. వీటిపై నియంత్రణ సాధించండి. వినయంగా ప్రజలతో ప్రేమగా, నవ్వుతూ జీవించండి. తెల్ల జుట్టు గురించి ఆందోళన వద్దు. కాళు అనుమతించే దాకా యాత్రలు చేయండి, నవ్వుతూ ఉండండి.తెల్లజుట్టు వయసుకి కాదు, అనుభవానికి గుర్తు. అందరితో స్నేహంగా ఉండండి, చిన్నవారినీ గౌరవించండి. నిశ్శబ్దంగా ఉన్నవారిని కూడా ఆప్యాయంగా పలకరించండి. గౌరవం ఇవ్వడం గౌరవం పొందడం యొక్క మొదటి అడుగు. ఈ10 చిట్కాలు పాటించండి. మీజీవితం ఎంతహాయిగా,ఆనందంగా, యవ్వనంగా గడుస్తుందో చూసి మీరు ఆశ్చర్యపోతారు!

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం.





**- గుత్తి కోయ గూడ ల్లో ప్రాథమిక పాఠశాల భవనాల ప్రారంభోత్సవం.**
**- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 11(పల్లె వెలుగు) నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం పోలీసు స్టేషన్ ముందు శుక్రవారం మోటార్ సైకిల్ చోరి.

(10వ తేదిన) పట్టపగలే పోలీసు స్టేషన్ ముందు పార్కు చేసిన ఏపి 21%జణ% 7429 నెంబరుగల మోటార్ సైకిల్ చోరికి గురైంది. దీనిఖరీదు రులక్ష పైగా విలువైన మోటారుసైకిల్ దొంగిలించ బడిందని బాధితుడు కౌలుట్లయ్య ఆవేధన వ్యక్తం చేశాడు. ఈమేరకు స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయటం జరిగింది. దీనిపై విచారణ జరిపి అవసరమైన చర్యలు చేపట్టి దొంగిలించ బడిన మోటారు సైకిల్ ను ఎక్కడ ఉన్నా తిరిగి తీసుకువచ్చి బాధితుడికి అప్పగించడం జరుగుతుందని ఎస్సై శివాంజల్ పేర్కొన్నారు.


# లయన్స్ క్లబ్ ఎన్టీపీసీ ఆధ్వర్యంలో మెగా దోమతెరల పంపిణీ

ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 11( పల్లె వెలుగు ) తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీస్సార్)కార్యక్రమంలో భాగంగా ఎన్టీపీసీ దక్షిణ విభాగం వారు లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ వివేకానందపురం లయన్స్ క్లబ్ ములుగు సంయుక్త ఆధ్వర్యంలో మెగా దోమతెరల పంపిణీ కార్యక్రమం చేపట్టి ములుగు జిల్లా సర్వాపురం, అంకన్న గూడెం, పెగడపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని వెయ్యి కుటుంబాలకు శనివారం రోజున దోమతెరల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధి ఎన్టీపీసీ దక్షిణ విభాగం మానవ వనరుల చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ ఎన్ పాణిగ్రాహి, విశిష్ట ఆతిధులు లయన్స్ పదాధికారులు లయన్స్ క్లబ్ ఫౌండేషన్ ఏరియా లీడర్ దీపక్ భట్టాచార్జీ, లయన్స్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఎన్టీపీసీ ద్వారా తాము గతంలో కూడా ములుగు జిల్లాలో ఆదివాసులకి వెయ్యికి పైగా చలి దుప్పట్లు పంపిణీ చేశామని, ఈ సంవత్సరం 38 లక్షల విలువగల 5000 దోమతెరలు తెలంగాణ రాష్ట్రంలో పంచుతున్నామని అందులో భాగంగా ములుగు జిల్లాలో వెయ్యి దోమతెరలు ఈ రోజు పంచుతూ ఎన్టీపీసీ తమ సామాజిక భాధ్యతను నెరవేర్చుకుంటున్నది అని తెలిపారు. లయన్ దీపక్ భట్టాచార్జీ మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరలుగా ములుగు జిల్లాలో లయన్స్ ద్వారా ఎన్నో సామాజిక సేవలు స్వచ్ఛందంగా అందజేస్తున్నామని ఇందులో భాగంగా గతంలో సోలార్ లైట్లు, చలి దుప్పట్లు, కోవిడ్ సమయంలో,అగ్ని ప్రమాదాలు, వరదల సమయంలో కూడా లయన్స్ క్లబ్బులు ద్వారా పెద్ద ఎత్తున వస్తువులు ములుగు మారుమూల ప్రాంతాల్లో అందజేసామని గుర్తుచేశారు. లయన్స్ 320ఎఫ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ పదమూడున్నర లక్షల పై చిలుకు మెంబర్ల సభ్యత్వం తో లయన్స్ ఇంటర్నేషనల్ ప్రపంచంలోని అతి పెద్ద స్వచ్చంద సంస్థ అని ఇందులో మరింత మంది సభ్యులుగా చేరి సామాజిక సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ ఏజీఎం అఖిల్ పట్నాయక్, లయన్స్ జిల్లా 320ఎఫ్ వైస్ గవర్నర్లు సుధాకర్ రెడ్డి, హరికిషన్ రెడ్డి, వివేకానందపురం క్లబ్ ప్రెసిడెంట్ నరేష్ చంద్ర దాస్,వైద్య శాఖాధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య, ములుగు క్లబ్ ప్రెసిడెంట్ దొంతిరెడ్డి శ్రీనివాస్, రేవూరి రమణ రెడ్డి, ప్రకాశం, రెడ్డి, ఆర్ సీ పద్మజ దేవి, జడ్ సీ, వనజ, వనజ రెడ్డి, మాధవ రెడ్డి, పి వి ఆర్ కె మీనన్, సెక్రటరీ చుంచు రమేష్, ట్రెజరర్ అడెపు రాజు, రవీందర్ రెడ్డి, కొండి సాంబశివ, పింగళి నాగరాజు, హరనాథ్, మోహన్, మెరుగు రమేష్, సుంకరి రవి, గంగిశెట్టి శ్రీనివాస్,సోమా నర్సయ్య, మోహన్, హరినాథ్, జగ్గూ నాయక్, ఆలోక్ కుమార్ ఝా, మధుమిత భట్టాచార్జీ, కాసుల రవి కుమార్, శోభా రాణి, ములుగు లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాలో కాల్పులు.. నలుగురి మృతి, పలువురికి గాయాలు

**మిసిసిపీలోలోని లేలాండ్ పట్టణంలో ఘటన**
**పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహణ**
**మ్యాచ్ అనంతరం ప్రజలు గుమికూడిన సమయంలో చోటు చేసుకున్న కాల్పులు**




అమెరికాలోని మిసిసిపీ రాష్ట్రంలో అర్ధరాత్రి కాల్పుల కలకలం రేపాయి. లేలాండ్ పట్టణంలో జరిగిన ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా, పది మందికి పైగా గాయపడ్డారు. మిసిసిపీ రాష్ట్ర సెనేటర్ డెరిక్ సిమ్మన్స్ ఈ ఘటనను ధృవీకరించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా అక్కడ ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించారు. మ్యాచ్ అనంతరం ప్రజలు పెద్ద సంఖ్యలో గుమికూడారు. ఆ సమయంలో కాల్పులు చోటు చేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిని రాష్ట్ర రాజధాని జాక్సన్ నగరంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కాల్పులకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదని నగర మేయర్ జాన్‌లీ ఒక వార్తా సంస్థకు వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నట్లు లేలాండ్ పోలీస్ డిపార్టుమెంట్ తెలిపింది.

# నకిలీ మద్యం కేసు... కింగ్‌పిన్ జనార్దన్‌రావు కథే వేరు!

**నకిలీ మద్యం కేసులో ప్రధాన సూత్రధారి జనార్దన్‌రావుకు 17వ తేదీ వరకు రిమాండ్**

**పినాయిల్ స్టిక్కర్లతో డబ్బాల్లో మద్యం రవాణా.. అధికారులను ఏమార్చే పన్నాగం**

**గోవా, హైదరాబాద్, బెంగళూరు కేంద్రంగా విస్తరించిన భారీ నెట్‌వర్క్**

**ఆర్థిక కష్టాలతో మొదలై.. ఖరీదైన బ్రాండ్లను సైతం నకిలీ చేసే స్థాయికి!**

ఆంధ్రప్రదేశ్‌ను కుదిపేస్తున్న ములకలచెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసులో ప్రధాన సూత్రధారి జనార్దన్‌రావుకు విజయవాడ న్యాయస్థానం ఈ నెల 17వ తేదీ వరకు రిమాండ్ విధించింది. శనివారం ఉదయం ఎక్సైజ్ శాఖ అధికారులు అతడిని ఏడు గంటల పాటు సుదీర్ఘంగా విచారించి, కీలక వివరాలు రాబట్టారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో జనార్దన్‌రావు నేర సామ్రాజ్యానికి సంబంధించిన విస్తుపోయే నిజాలు, అతని కార్యకలాపాల వెనుక ఉన్న పక్కా ప్రణాళికలు వెలుగులోకి వచ్చాయి.

**ఆర్థిక కష్టాల నుంచి అక్రమ దందాలోకి.** రిమాండ్ రిపోర్టు ప్రకారం, జనార్దన్‌రావు 2012 నుంచి మద్యం వ్యాపారంలో ఉన్నాడు. ఇబ్రహీంపట్నంలో 'ఏఎన్ఆర్' పేరుతో బార్ నడుపుతూ మంచి లాభాలు ఆర్జించాడు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారి పక్కనే ఉన్న బార్‌ను వేరే ప్రాంతానికి మార్చడంతో వ్యాపారం దెబ్బతింది. దీనికి తోడు కరోనా మహమ్మారి సృష్టించిన ఆర్థిక సంక్షోభంతో 2021 నాటికి తీవ్ర నష్టాల్లో కూరుకుపోయాడు. ఈ కష్టాల నుంచి గట్టెక్కేందుకు అడ్డదారిని ఎంచుకున్నాడు. నకిలీ మద్యం తయారీతో సులువుగా డబ్బు సంపాదించవచ్చని భావించి, ఆ దిశగా ప్రణాళికలు రచించాడు. మొదట హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఒక గదిని అద్దెకు తీసుకుని తన కార్యకలాపాలు ప్రారంభించాడు. అధికారులకు అనుమానం రాకుండా ఉండేందుకు ఓ సరికొత్త ఎత్తుగడ వేశాడు. 35 లీటర్ల ప్లాస్టిక్ డబ్బాల్లో మద్యాన్ని నింపి, వాటిపై 'ఫినాయిల్' అని స్టిక్కర్లు అంటించి నకిలీ ఇన్‌వాయిస్‌లతో ఇబ్రహీంపట్నంకు తరలించేవాడు. అక్కడ ఈ కేసులో ఐదో నిందితుడైన హాజీ వాటిని అందుకుని, లీటర్ బాటిళ్లలో నింపి విక్రయించేవాడు. ఇలా కొన్నాళ్లపాటు తన అక్రమ వ్యాపారాన్ని గుట్టుచప్పుడు కాకుండా నడిపించాడు.

**గోవా కేంద్రంగా భారీ నెట్‌వర్క్** 2023లో గోవాకు వెళ్లిన జనార్దన్‌రావుకు, అక్కడే స్థిరపడిన తెలుగు వ్యక్తి, ఈ కేసులో మూడో నిందితుడైన బాలాజీతో పరిచయం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో మద్యం ధరలు అధికంగా ఉన్నాయని, గోవా నుంచి ఖరీదైన బ్రాండ్లను తక్కువ ధరకు తెచ్చి అమ్మితే భారీ లాభాలు వస్తాయని బాలాజీ ఆశ చూపాడు. దీంతో వీరిద్దరూ కలిసి నకిలీ మద్యం తయారీని మరింత విస్తృతం చేయాలని నిర?యించుకున్నారు. డిస్టిలరీలతో పరిచయాలున్న బాలాజీ ముడిసరుకు (స్పిరిట్) సరఫరా చేసేవాడు. హైదరాబాద్‌కు చెందిన మరో నిందితుడు రవి (ఏ4) నకిలీ లేబుల్స్, ప్రసాద్ అనే వ్యక్తి బాటిల్ మూతలను సమకూర్చేవారు. ముడిసరుకును బెంగళూరు, ముంబయి, ఢిల్లీ వంటి నగరాల నుంచి ఐషర్ వ్యాన్‌లలో తరలించేవారని రిపోర్టులో పేర్కొన్నారు. **బార్‌లోనే తయారీ.. టీడీపీ నేతతో స్నేహం** 2023 నుంచి ఇబ్రహీంపట్నంలోని తన ఏఎన్ఆర్



బార్‌లోనే కల్తీ మద్యం తయారీని ప్రారంభించాడు. మంజీరా విస్కీ, కేరళ మాల్ట్, ఓల్డ్ అడ్మిరల్, క్లాసిక్ బ్లూ వంటి ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ మద్యాన్ని సృష్టించి, మొదట తమ బార్‌లోనే అమ్మేవారు. ఈ దందాలో ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.35 నుంచి రూ.40 వరకు లాభం పొందినట్లు తేలింది. 2024 ఎన్నికల సమయంలో నిఘా పెరగడంతో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఇదే సమయంలో తంబళ్లపల్లి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జయచంద్రారెడ్డితో జనార్దన్‌రావుకు స్నేహం ఉందని, ఆయన అనుచరులైన సురేంద్ర నాయుడు, పీఏ రాజేష్‌లు వైన్ షాపులు దక్కించుకున్నారని కూడా రిపోర్టులో ప్రస్తావించారు. అయితే మద్యం వ్యాపారంలో అనుభవం లేకపోవడంతో వీళ్లిద్దరూ నష్టపోయారు. 2025 మే నెల నుంచి ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలలో ఏకకాలంలో మళ్లీ తయారీని మొదలుపెట్టాడు. అయితే, గత నెల 25న జయచంద్రారెడ్డి దక్షిణాఫ్రికాలో ఉన్నాడని తెలిసి జనార్దన్‌రావు కూడా అక్కడికి వెళ్లాడు. రువాండాలో ఉన్న సమయంలోనే ములకలచెరువు అడ్డాపై ఎక్సైజ్ అధికారులు దాడి చేసి గుట్టురట్టు చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు 10 మందిని అరెస్టు చేసినట్లు, జనార్దన్‌రావు విచారణలో మరిన్ని కీలక విషయాలు బయటపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## నారా భువనేశ్వరికి ప్రతిషా'త్మక అవార్డు... "మై డియర్ భు" అంటూ సీఎం చంద్రబాబు స్పందన

**నారా భువనేశ్వరికి ప్రతిషా'త్మక ఐఓడీ ఫెలోషిప్ అవార్డు**

**2025 సంవత్సరానికి గాను ఈ గౌరవ పురస్కారానికి ఎంపిక**

**సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు**

**ఆమె నా వెనుక కాదు, నా కంటే ఎంతో ముందుందంటూ ప్రశంస**

**భువనేశ్వరి అంకితభావం, నిజాయతీ తనకు సూర్తి అని వ్యాఖ్య**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి ఒక ప్రతిషా'త్మక గౌరవాన్ని అందుకున్నారు. వ్యాపార రంగంలో విశేషంగా రాణిస్తున్న ఆమెకు 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడీ) డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు- 2025' లభించింది. ఈ ప్రత్యేక సందర్భంలో సీఎం చంద్రబాబు తన అర్ధాంగిని అభినందిస్తూ సోషల్ మీడియాలో ఒక ప్రేమపూర్వక సందేశాన్ని పంచుకున్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ పురస్కారం లభించడం పట్ల చంద్రబాబు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "మై డియర్ భు (భువనేశ్వరి), ఐఓడీ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025 అందుకున్న నిన్ను చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. నీ అంకితభావం, నిజాయతీ, మౌనంగా ఉండే నీ బలం చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా నాకు ఎంతో సూర్తినిస్తాయి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అంతేకాకుండా, తన విజయంలో భార్య పాత్రను కొనియాడుతూ చంద్రబాబు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "విజయం సాధించిన ప్రతి పురుషుడి వెనుక ఒక బలమైన మహిళ ఉంటుందని అందరూ అంటుంటారు. కానీ నా విషయంలో మాత్రం నువ్వు నా వెనుక లేవు, నా కంటే ఎన్నో మైళ్ల ముందున్నావు. నాకంటే ముందే అవార్డులు అందుకుంటున్నావు" అంటూ భార్యపై తనకున్న గౌరవాన్ని, ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా తన అర్ధాంగికి వచ్చిన అవార్డు తాలూకు పత్రాన్ని కూడా చంద్రబాబు తన ట్వీట్ లో పంచుకున్నారు.

## వీసీ సజ్జనార్‌ను కలిసిన మెగాస్టార్ చిరంజీవి



హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిశారు. దాదాపు నాలుగేళ్ల పాటు టీజీఎస్ఆర్టీసీ ఎండీగా పనిచేసిన సజ్జనార్ ఇటీవల హైదరాబాద్ సీపీగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చిరంజీవి సజ్జనార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇరువురు కలిసి పలు అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. గతంలో సైబరాబాద్ సీపీగా సజ్జనార్ పనిచేసిన సమయంలో, కరోనా వ్యాప్తి అధికంగా ఉన్నప్పుడు ప్లాస్మా దానం యొక్క ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఇరువురు కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో సజ్జనార్ మళ్లీ పోలీస్ యూనిఫామ్ ధరించడంతో చిరంజీవి ఆయనను కలిసి అభినందించారు.

## బెంగాల్ లో మరో వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచారం




ఆర్జీ కర్ వైద్య కళాశాల ఘటన మరువకముందే, పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ బర్ధమాన్ జిల్లా దుర్గాపూర్‌లో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న ఒడిశాకు చెందిన విద్యార్థిని సామూహిక అత్యాచారానికి గురైంది. ఈ అమానవీయ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశాలోని జలేశ్వర్‌కు చెందిన బాధితురాలు శుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో తన క్లాస్‌మేట్‌తో కలిసి భోజనం కోసం కాలేజీ ప్రాంగణం నుంచి బయటకు వచ్చింది. ఆ సమయంలో కొందరు దుండగులు వారిని అడ్డగించి వేధించడం మొదలుపెట్టారు. భయంతో ఆమె స్నేహితుడు అక్కడి నుంచి పారిపోగా, ఒంటరిగా చిక్కిన యువతిని సమీపంలోని పొదల్లోకి లాక్కెళ్లి ఈ దారుణానికి పాల్పడ్డారని అసన్సోల్-దుర్గాపూర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. అనంతరం నిందితులు ఆమె ఫోన్‌ను కూడా లాక్కుని పరారయ్యారు. ఈ ఘటనపై కాలేజీ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనతో ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. "ఇక్కడ మా కుమార్తె చదువును కొనసాగించబోము. తనని ఇంటికి తీసుకెళ్లిపోతాం" అని ఆమె తల్లిదండ్రులు మీడియాతో అన్నారు. ఈ ఘటనపై స్థానిక బీజేపీ నాయకత్వం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. గతంలో సంచలనం సృష్టించిన ఆర్జీ కర్ జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్య కేసు తరహాలోనే ఈ కేసు వివరాలను కూడా కప్పిపుచ్చే ప్రయత్నం జరగకూడదని వారు డిమాండ్ చేశారు. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సభ్యురాలు అర్చనా మజుందార్ కూడా ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించకపోవడం వల్లే అత్యాచారాలు, లైంగిక దాడులు పెరుగుతున్నాయి. బెంగాల్‌లో ఏ ఒక్క రేపిస్టుకు ఉరిశిక్ష పడినట్లు మేము చూడలేదు" అని ఆమె వ్యాఖ్యానించారు. న్యాయం ఆలస్యం కావడం వల్లే నేరస్థులకు భయం లేకుండా పోతోందని ఆమె అభిప్రాయపడ్డారు. నిందితుల ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## సోమలలో ఎడతెరపిలేని వర్షం



సోమల మండలం పెద్దఉప్పరపల్లె, అన్నెమ్మగారిపల్లె, పేటూరు పంచాయతీల్లో శుక్రవారం రాత్రి ఎడతెరపి లేని వర్షం కురవడంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. పెద్దఉప్పరపల్లె-పలమనేరు మార్గంలోని తాత్కాలిక కల్వర్టు గార్గేయ నది ప్రవాహంతో కొట్టుకుపోయింది. దీంతో పేటూరు, బసవపల్లె, పొలికిమాకులపల్లె, ఎర్రగుంతలపల్లె, బోనమంద, చిన్నకమ్మపల్లె, దుర్గంకొండ గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. పలు ప్రాంతాల నుంచి వంకలు గార్గేయ నదిలో కలవడంతో నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈక్రమంలోనే పలు గ్రామాల ప్రజలు పెద్దఉప్పరపల్లెకు రాలేకపోతున్నారు. పెద్దఉప్పరపల్లె నుంచి పలమనేరుకు వెళ్లే ఆర్టీసీ సర్వీసును రద్దు చేశారు. అలాగే పెద్దఉప్పరపల్లె నుంచి చౌడేపల్లెకు వెళ్లు మార్గంలో దేవళకుప్పం వద్ద సీతమ్మ చెరువుకు వచ్చే వంక ఉధృతితో బయ్యారెడ్డిపల్లె, మేకలచిన్నేపల్లె, దేవళకుప్పం, చిన్నదేవళకుప్పం గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. పెద్దఉప్పరపల్లె నుంచి రెడ్డివారిపల్లె, దుర్గంకొండ మార్గంలోని గార్గేయనది ఉధృతితో ఈమార్గంలోనూ ప్రయాణాలు స్తంభించాయి. సోమల-పెద్దఉప్పరపల్లె మార్గంలోని సీతమ్మచెరువు మొరవ వద్ద భారీ నీటి ప్రవాహం వేగం పుంజుకుంది. వర్షం నీటితో నిండిన వేరుశనగ పంట కుళ్లిపోతోంది. బొప్పాయి, టమోటా పంటలకు తీవ్ర నష్టం జరిగింది. కోతలు చేయలేక మార్కెట్‌కు తరలించడానికి వీలులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## స్వశక్తి మహిళలకు ఇందిరమ్మ చీరలు..

చీరలు ఎప్పుడెప్పుడు పంపిణీ చేస్తారా అని ఎదురు చూస్తున్న స్వశక్తి మహిళలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరిం చుకుని నవంబరు 19న ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర?యించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వర్‌రావు ప్రకటించారు. దీంతో జిల్లా అధికార యం త్రాంగం ఇందిరమ్మ చీరలను వచ్చే నెలలో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక ముందు నవంబరు 19వ తేదీన పంపిణీ చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర?యించినప్పటికీ, షెడ్యూల్ రావ డంతో అధికారికంగా ప్రకటించలేక పోయారు. ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు తాత్కాలికంగా ఆరు వారాల పాటు నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఎన్నికల కోడ్ నిలిచిపోయింది. దీంతో స్వశక్తి సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేయాలని అధికారికంగా ప్రభుత్వం నిర?యించింది. ఇప్పటి వరకు జిల్లాకు 75,204 చీరలు సరఫరా కాగా, వచ్చే నెల 15వ తేదీ కల్లా మొత్తం సరఫరా కానున్నాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల ఆత్మహత్యల నివారణ కోసం వారికి ఏడాదంతా ఉపాధి కల్పించేందుకు గాను గత ప్రభుత్వ హయాంలో 18 ఏళ్ల వయసు నిండిన వారి నుంచి మొదలుకుని వృద్ధుల వరకు బతుకమ్మ చీరల పేరిట పండుగకు ముందు ఒక్కో మహిళకు ఒక చీర పంపిణీ చేశారు. ఆ చీరలు అంత నాణ్యతగా లేకపోవడంతో వాటిపై మెజారిటీ మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. చాలా మంది వాటిని కట్టుకోకుండా ఇతరత్రా అవసరాలకు ఉపయోగించారు. ఎక్కువగా చేన్ల వద్ద వన్యప్రాణులు రాకుండా ఉండేందుకు బెదురు కోసం కట్టారు. యేటా మహిళలకు చీరలు ఇచ్చే విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నది. గత ఏడాది ప్రభుత్వం చీరలు పంపిణీ చేయక పోగా, ఈ ఏడాది చీరలు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. **ఒక్కో మహిళకు రెండు చీరలు..** స్వశక్తి సంఘాల మహిళలందరి గౌరవం కోసం ఒక్కొక్కరికి రెండు చీరల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర?యించింది. ఆ మేరకు చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇచ్చింది. అయితే గతంలో 18 ఏళ్ల నుంచి మొదలుకుని వృద్ధుల వరకు అందరికీ ఇచ్చినట్లు గాకుండా స్వశక్తి సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలకే రెండు చీరలు ఇస్తున్నది. దీనికి పండుగ నేపథ్యం కాకుండా ఇందిరాగాంధీ జయంతిని పురస్క రించుకుని ఇందిరమ్మ చీరలను ఇవ్వాలని ప్రభుత్వం నిర?యించింది. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1,12,992 మంది మహిళలు, పట్టణ ప్రాంతాల్లో 37,848 మంది మహిళలు మొత్తం 1,50,840 మంది దాదాపు 38 వేల స్వశక్తి సంఘాల్లో సభ్యులుగా ఉన్నట్లు డీఆర్‌డీఓ అధికారులు గుర్తించారు.

## రాజన్న, భీమన్న ఆశీస్సులతో లోకకల్యాణం..



వేములవాడ రాజన్న, భీమన్నల ఆశీస్సులతో లోకకల్యాణం జరగాలని, రాష్ట్ర ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధిలో భాగంగా శనివారం ఉదయం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయంలోని ఉత్సవమూర్తులైన పార్వతిరాజరాజేశ్వర స్వామి, శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారలను రాజన్న ఆలయం నుంచి అర్చక పరివారంతో ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో ఊరేగింపుగా బీమన్న ఆలయానికి తీసుకువచ్చారు. ఈవోతో కలిసి భీమన్న ఆలయంలో కోడెమొక్కును చెల్లించుకున్నారు. శ్రీభీమేశ్వర, శ్రీనగరేశ్వర స్వామి వారి ఆలయాల్లో ఏర్పాటు చేసిన పలు ఆర్జిత సేవలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఈవో రమాదేవి, ఆర్డీవో రాధాబాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, సలహాలు, సూచనలు తీసుకుని ఆలయ విస్తరణ చేపడుతున్నామన్నారు. రాజన్న ఆలయంలో జరుగుతున్న పనుల నేపథ్యంలో స్వామి వారికి ఏకాంత సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. శ్రీపార్వతిపరమేశ్వరుల ఉత్సవ మూర్తులను, క్షేత్రపాలకుడు అనంత పద్మనాభస్వామి ఉత్సవమూర్తులను భీమేశ్వర ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఆర్జిత సేవలు కల్పిస్తామన్నారు. రానున్న మరో వంద సంవత్సరాల వరకు భక్తులక ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈనెల 19వ తేదిన శృంగేరి పీఠాధిపతి విదిశేఖర భారతి శర్మ స్వామి వేములవాడకు రానున్నారని, శ్రీస్వామి వారిని దర్శించుకుని పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప రామకృష?, ఏఈవోలు శ్రవణ్‌కుమార్, అశోక్, శ్రీనివాస్, జయకుమారి కాంగ్రెస్ నాయకులు రొండి రాజు, కనికరపు రాకేష్, సంద్రగిరి శ్రీనివాస్, నిత్యానందరావు, నాగం కుమార్, పిల్లి కనుకయ్య, గాలిపెల్లి స్వామి, పాత సత్యలక్ష్మీ తదితరులు ఉన్నారు.

## ఒకే చోట అన్ని రకాల న్యాయసేవలు...

ప్ర జలకు న్యాయసేవలను ఒకే చోట అందించాల న్న లక్ష్యంతో భవన సముదాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. నస్పూర్‌లో రూ. 81 కో ట్ల వ్యయంతో నిర్మించే జిల్లా కోర్టుల భవన స ముదాయ నిర్మాణ పనులను శనివారం హైదరా బాద్ నుంచి వర్చువల్ విధానం ద్వారా చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ప్రారంభించగా, నస్పూర్‌లో హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మి నిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడు తూ భవన నిర్మాణ పనులు అన్ని రకాల న్యా య సేవలను ప్రజలకు అందుబాటులోకి తొం దరగానే రానున్నాయన్నారు. నస్పూర్‌లో ఏర్పా టు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతితిగా హాజ రైన హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటి వ్ జడ్జి నగేష్ భీమపాక మాట్లాడుతూ ఒకే చో ట ప్రజలకు జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యా యసేవలు అందుతాయన్నారు. రూ. 81 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణ పనులు మొదలైయ్యాయన్నారు. రెండేళ్ల కాలపరిమితితో జూన్ 2027 నాటికి కోర్టుల భవన సముదా యం పూర్తయ్యే విధంగా ఎప్పటికప్పుడు చర్య లు చేపట్ట నున్నట్లు తెలిపారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ కోర్టుల భవన సముదాయ పనుల నిరీ?త గడువులోగా కాంట్రాక్టర్ పనులు చేయాలని సూచించారు. భవనం పూర్తయితే న్యాయ సేవలు ప్రజలకు చేరువలోకి వస్తాయ న్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవ రం జగన్ మాట్లాడుతూ 20 ఏళ్ల కల నేడు సా కారం అయిందన్నారు. కోర్టుల ఏర్పాటుకు తా మేంతో కష్టపడ్డామన్నారు. అంతకు ముందు హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జ డ్జి నగేష్ భీమపాకకు న్యాయవాదులు, అధికా రులు ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌర వ వందనం స్వీకరించారు.

## ఉద్యోగాలు వెతికేవారుగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చేవారుగా యువత ఉండాలి: కేటీఆర్

**కోయంబత్తూరులో ఎఫ్ఎంఎఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన కేటీఆర్**

**అవకాశాల కోసం ఎదురుచూడకుండా మీరే సృష్టించుకోవాలని యువతకు పిలుపు**

**పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత మీ సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారని వ్యాఖ్య**

**తెలంగాణ రాష్ట్ర సాధన ప్రయాణాన్ని గుర్తుచేసిన కేటీఆర్**

ఉద్యోగులు వెతికేవారుగా కాకుండా, ఉద్యోగాలు ఇచ్చేవారుగా నేటి యువత ఉండాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కోయంబత్తూరులో జరిగిన 10వ ఎఫ్ఎంఏఈ - నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ 2025కి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అవకాశాల కోసం ఎదురుచూడకుండా మీరే సృష్టించుకోవాలని పిలుపునిచ్చారు. పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత మీ సొంత సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన ప్రయాణాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు రాష్ట్ర ఏర్పాటు సాధ్యం కాదని చాలామంది సందేహించారని, అలాంటి రాష్ట్రాన్ని సాధించామని పేర్కొన్నారు. 11 సంవత్సరాల తర్వాత ఎన్నో రంగాల్లో దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలబడిందని వ్యాఖ్యానించారు. తెలంగాణ సాధించిన ప్రగతి విశ్వాసానికి, పట్టుదలకు, దార్శనికతకు నిదర్శనమని అన్నారు. మీరు ఇతరులు అనుకున్న దాని కంటే చాలా తెలివైన వారని, బాధ్యత కలిగిన వారని జెన్ జెడ్‌ను ఉద్దేశించి అన్నారు. భారతదేశాన్ని ముందుకు నడిపించేది మీరేనని వ్యాఖ్యానించారు. మోటార్ స్పోర్ట్స్ అయినా, జీవితమైనా విజయం కేవలం యాద ృఛికంగా రాదని సూచించారు. మనం అవకాశాలను రూపొందించుకోవాలని, ధైర్యంతో అమలు చేయాలని, అప్పుడే భవిష్యత్తు నిర్మితమవుతుందని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్ నిర్వహణ గురించి ప్రస్తావించారు. తాము నిర్వహించిన ఫార్ములా ఈ-రేసు కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదని, ఆవిష్కరణలు, క్లీన్ మొబిలిటీ, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణ కేంద్రంగా ప్రపంచ వేదికపై అడుగు పెట్టిందనడానికి ప్రతీక అని కేటీఆర్ అన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com